జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*
https://prajapalana.com/epaper.php

చదవండి... చదివించండి... చందాదారులుగా చేరండి...
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
న్యూస్ ఈజ్ రైట్
6-2-29/3/12, 3వ అంతస్థు,
దౌలత్ ప్లాజా, లక్డీకాపూల్, హైదరాబాద్ - 004
వివరాలకు సంప్రదించండి : 8886022523

సంపుటి 5 సంచిక 17 | హైదరాబాద్, నవంబరు 07 ఆదివారం 2021 | 8 పేజీలు | వెల : 5.00



## లంక నుంచి.. అయోధ్యకు సీతమ్మ

అయోధ్య,నవంబరు 06 ప్రజాపాలన ప్రతినిధి: శ్రీరాముని వనవాసం సమయంలో సీతమ్మను రావణుడు అపహరించాడు. లంకలోని అశోకవనంలో ఆమెను బంధించాడు. అప్పుడు అశోకవనంలో సీతమ్మ కూర్చున్న శిల ఇప్పటికీ అలాగే ఉంది. అశోకవాటికలోని శిలను అయోధ్యకు తీసుకొచ్చారు. ఈ శిలను సీతాదేవిగా భావిస్తారు. ఆనాటి అశోకవనంలో సీతమ్మ కూర్చున్నట్టుగా విశ్వసిస్తున్న చిన్న శిలను శ్రీలంక ప్రభుత్వం భారత్‌కు పంపింది. అయోధ్యలోని రామమందిరానికి కానుకగా ఇచ్చింది. తాజాగా ప్రత్యేక విమానంలో శ్రీలంక నుంచి బౌద్ధ భిక్షువులు సీతాదేవికి చెందిన ఆ శిలను తీసుకొచ్చారు. పుష్పక విమానంలో అయోధ్యకు చేరుకున్న సీతాదేవి శిలకు యూపీ ప్రభుత్వం ఘన స్వాగతం పలికింది. స్వయంగా యోగి ఆదిత్య నాథ్ ఎయిర్ పోర్టుకు చేరుకుని సాగర స్వాగతం పలికారు. మేళ తాళాలతో అమ్మవారిని ఊరేగింపుగా తరలించారు. ప్రపంచవ్యాప్తంగా ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న అయోధ్య రామయ్య గుడి తలుపులు 2023 నాటికి తెరుచుకోనున్నాయి. 2023 చివరి నాటికి భక్తులకు దర్శన భాగ్యం కల్పించనున్నారు. 2025 నాటికి మొత్తం 70 ఎకరాల్లో అయోధ్య రామమందిరాన్ని పూర్తిగా అభివృద్ధి చేయాలని రామజన్మ భూమి ట్రస్టు నిర్ణయించింది.

### తెలంగాణలో 8 వేల ఎకరాల అటవీ భూమి..
## ఆక్రమణకు గురైంది: కేటీఆర్



సిరిసిల్ల,నవంబర్ 6 (ప్రజాపాలన ప్రతినిధి) పోడు భూములపై అవగాహన భేటీలో మంత్రి కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ 8 వేల ఎకరాల అటవీ భూమి ఆక్రమణకు గురైందని తెలిపారు. 67 గ్రామాల పరిధిలో సదస్సులు నిర్వహించి సమస్య పరిష్కరిస్తామని చెప్పారు. నవంబర్ 8 నుంచి గ్రామాల వారిగా సదస్సులు నిర్వహిస్తామని తెలిపారు. దరఖాస్తు చేసుకున్న పోడు రైతుల అర్జీలని పరిశీలిస్తామని, భవిష్యత్‌లో అటవీ భూములు ఆక్రమణకు గురి కాకుండా.. ఫారెస్ట్ రైట్స్ కమిటీ ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. ప్రభుత్వానికి రెండో ఎజెండా ఏమీ లేదని కేటీఆర్ స్పష్టం చేశారు.



### ఎన్‌సీఏ డైరెక్టర్‌గా వీవీఎస్ లక్ష్మణ్..!

ఢిల్లీ, నవంబరు 06 ప్రజాపాలన ప్రతినిధి: : నేషనల్ క్రికెట్ అకాడమీ(ఎన్‌సీఏ) డైరెక్టర్‌గా టీమిండియా మాజీ క్రికెటర్, హైదరాబాదీ స్టయిలిష్ ప్లేయర్ వీవీఎస్ లక్ష్మణ్ పేరు దాదాపుగా ఖరారైనట్లు తెలుస్తోంది. ప్రస్తుత ఎన్‌సీఏ హెడ్ రాహుల్ ద్రవిడ్.. టీమిండియా హెడ్ కోచ్‌గా బాధ్యతలు చేపట్టనుండడంతో ఆ స్థానాన్ని లక్షణ్‌తో భర్తీ చేయాలని బీసీసీఐ భావిస్తున్నట్లు సమాచారం. ఈ మేరకు లక్షణ్‌ను ఒప్పించేందుకు బీసీసీఐ అధ్యక్షుడు సౌరవ్ గంగూలీ, కార్యదర్శి జై షాలే నేరుగా రంగప్రవేశం? చేశారని బీసీసీఐ వర్గాలు పేర్కొన్నాయి. లక్ష్మణ్ ఎన్‌సీఏ హెడ్ పదవిని చేపట్టేందుకు (మిగతా 2లో..)

## ఆకలినైనా భరిస్తాం..ఆత్మగౌరవాన్ని వదులుకోం



హైదరాబాద్,నవంబర్ 6 (ప్రజాపాలన ప్రతినిధి) : తెలంగాణలో ఆట మొదలైందన్నారు బీజేపీ ఎమ్మెల్యే ఈటల రాజేందర్. ఆకలినైనా భరిస్తాం..ఆత్మ గౌరవాన్ని వదులుకోమన్నారు. విజయోత్సవం ర్యాలీ అనంతరం బీజేపీ స్టేట్ ఆఫీసులో మాట్లాడిన ఈటల..ఈ విజయం హుజూరాబాద్ ప్రజలకు అంకితం అన్నారు. హుజురాబాద్ ప్రజలు కేసీఆర్ చెల్లుమనిపించారని.. ప్రజా స్వామ్యాన్ని కేసీఆర్ అపహాస్యం చేశారన్నారు. కేసీఆర్ ఎన్ని బెదిరింపులకు పాల్పడ్డా ..పులి బిడ్డల్లాగా ఓట్లేసి గెలిపించారన్నారు. ఈ ఎన్నిక తెలంగాణ రాష్ట్రాన్ని కాపాడే ఎన్నిక అని.. కేసీఆర్ అహంకారాన్ని దించేలా చేశారన్నారు. అధికార, ధన బలంతో .. పోలీసుల ముందే డబ్బులు పంచినా .. ప్రజలు మాత్రం ధర్మం వైపే నిలబడ్డారన్నారు. 2023లో బీజేపీజెండా ఎగరబోతుందన్నారు. నిరంకుశ పాలనకు ప్రజలు చరమగీతం పాడబోతున్నారని చెప్పారు ఈటల.. ఎన్ని ప్రలోభాలు పెట్టినా..హుజురాబాద్ ప్రజలు ఆత్మగౌరవాన్ని కోల్పోలేదన్నారు. (మిగతా 2లో..)

## ప్రజా సమస్యలపై ..పోరుబాట: రేవంత్



హైదరాబాద్,నవంబర్ 6 (ప్రజాపాలన ప్రతినిధి) ప్రజా సమస్యలపై కార్యాచరణ రూపొందించామని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ప్రకటించారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ రైతు సమస్యలు తెలుసుకోవడానికి ఆదివారం 4 బృందాలు పర్యటిస్తాయని తెలిపారు. పెట్రో ధరలు పెంచి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దోపిడీ దొంగలుగా మారాయని దుయ్యబట్టారు. విద్యార్థి నిరుద్యోగ జంగ్ సైరన్‌పై కార్యాచరణ రూపొందించామని పేర్కొన్నారు. దళితుల ఆత్మగౌరవాన్ని రూ.10 లక్షలిచ్చి సీఎం కేసీఆర్ కొనాలనుకున్నారని రేవంత్‌రెడ్డి మండిపడ్డారు.

### విజయగర్జన
## సభ కాదు.. కల్వకుంట్ల సభ!



వరంగల్, నవంబర్ 6 (ప్రజాపాలన ప్రతినిధి) వరంగల్ లో పెట్టేది టీఆర్ఎస్ విజయగర్జన సభ కాదు.. కల్వకుంట్ల సభ అన్నారు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి. తెలంగాణలో ప్రజాపాలన బీజేపీతోనే సాధ్యమన్నారు. ఉద్యమకారులు, కవులు, కళాకారులు బీజేపీలోకి రావాలని ఆహ్వానించారు కిషన్ రెడ్డి. బీజేపీ స్టేట్ ఆఫీస్ లో ఈటల రాజేందర్ విజయోత్సవ సభకు నేతలు హాజరయ్యారు. ఎప్పుడు ఎన్నికలు వచ్చినా బీజేపీ కార్యకర్తలు రెడీగా ఉండాలన్నారు నేతలు.

**మధ్యంతర ఎన్నికలు వచ్చే అవకాశం**

తెలంగాణలో మధ్యంతర ఎన్నికలు వచ్చే అవకాశం ఉందన్నారు బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యులు వివేక్ వెంకటస్వామి.. బీజేపీ స్టేట్ ఆఫీస్ లో ఈటల రాజేందర్ విజయోత్సవ సభకు వివేక్ వెంకటస్వామి హాజరయ్యారు.. ఎప్పుడు ఎన్నికలు వచ్చినా బీజేపీ కార్యకర్తలు రెడీగా ఉండాలన్నారు. హుజురాబాద్ లో 500 కోట్లను కేసీఆర్ ఖర్చు పెట్టారన్నారు. అయినా ఈటల గెలుపును అడ్డుకోలేదన్నారు వివేక్ వెంకటస్వామి..

### ఆర్టీసీ వడ్డన..
## రంగం సిద్ధం !




హైదరాబాద్,నవంబర్ 6 (ప్రజాపాలన ప్రతినిధి) సామాన్యులకు కాస్త షాకింగ్ న్యూస్ అనే చెప్పాలి. ఇప్పటికే నిత్యావసరాల ధరలు దూసుకుపోతున్నాయి. పెట్రోల్, డీజిల్ ఉన్నోడికే అందుతామ్ అన్నట్లు దూసుకుపోతున్నాయి. వంట గ్యాస్ వాయించేస్తోంది. ఆఖరికి కూరగాయలు కూడా కన్నీరు పెడుతున్నాయి. తాజాగా తెలంగాణ ప్రజలపై మరో భారం పడనుంది. బస్ ఛార్జీలు పెరగబోతున్నాయి. త్వరలోనే దీనిపై కేబినెట్‌లో నిర్ణయం జరగబోతోంది. కిలోమీటరుకు 15 పైసల నుంచి 30 పైసలు పెంచాలనే ఆలోచన చేస్తోంది తెలంగాణ ఆర్టీసీ. పెరిగిన డీజిల్ భారం నుంచి బయట పడాలంటే చార్జీలు స్వల్పం పెంచాలని భావిస్తోంది ఆర్టీసీ యాజమాన్యం. చార్జీల పెంపు ద్వారా ప్రయాణికులపై వెయ్యి కోట్ల వరకు భారం పడే అవకాశం ఉందని తెలుస్తోంది. ఆర్టీసీ ఇప్పటికే తీవ్రమైన నష్టాల్లో ఉంది. బ్యాంకుల నుంచి తీసుకున్న అప్పులు తీర్చేందుకు చాలా ఇబ్బందులు పడుతోంది. కరోనా కష్టాలు కూడా తోడయ్యాయి. ఛార్జీల పెంపుపై ఆర్టీసీ అధికారులు నేరుగా సీఎంకు (మిగతా 2లో..)



స్నేహా గ్రూప్ ఆఫ్ ఆర్గనైజేషన్స్

www.snehaclub.org
www.snehanews.com
www.ambedkartv.org
www.ambedkarrajaneethi.com

మిత్రులారా !

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీ ఆర్ అంబేడ్కర్ గారి 1956 మార్చ్ 18 నాటి ఆగ్రా ప్రసంగం మరియు ఎకనమిక్ విజన్ స్పూర్తి తో, వారి ఆశయాల సాధనకు తన వంతు బాధ్యతగా 2001 లో డాక్టర్ కటికల శివ భాగ్యారావు IRS గారు ప్రభుత్వ ఉద్యోగం చేస్తూనే తన పే బ్యాక్ టు సొసైటీ దృక్పథంతో స్నేహా క్లబ్ ను మొదలు పెట్టి రెండు రాష్ట్రాల్లో ఉన్న సుమారు 2 లక్షల మంది బహుజనులు ఆచరణాత్మక అంబేడ్కరిజం వైపు నడిచే విధంగా ఉత్సాహపరిచారు. ఈ 20 సంవత్సరాల్లో సుమారు12 కోట్ల విరాళాలతో 17 లక్షల మందికి ప్రత్యక్షంగా విద్యాభివృద్ధికి సహాయ పడి 3 వేల మంది ఉద్యోగాలు పొందేలా కృషి చేసింది. 2001లో స్నేహా క్లబ్ తో మొదలై 2020 వరకు 16 సంస్థలు గా ఎదిగి పారదర్శకంగా దిగ్విజయంగా నడుస్తున్నాయి. బహుజనులఅభివృద్దే అంబేడ్కరిజం. అంబేడ్కరిజాన్ని కాంక్షించే ప్రతి ఒక్కరూ ఈ దిగువ తెలిపిన సంస్థల్లో స్వచ్ఛందంగా సభ్యులుగా గానీ సపోర్టర్స్ గా గానీ చేరడానికి ఇదే మా ఆహ్వానం.

1. స్నేహా క్లబ్: మనల్ని మనం గౌరవించుకుంటూ ఏ ఇతర కులాన్ని గానీ, మతాన్ని గానీ, వ్యక్తిని గానీ అగౌరవ పరచకుండా /కించపరచకుండా డాక్టర్ బీ ఆర్ అంబేడ్కర్ గారు చెప్పిన పే బ్యాక్ టు సొసైటీ కి కృషి చేయడం.
2. స్నేహా మ్యారేజ్ బ్యూరో: మానవ సంబంధాలు ఆర్థిక సంబంధాల మీదే ఆధారపడుతున్న ఈ సమాజంలో తక్కువ ఖర్చుతో స్నేహా సభ్యులకు మరియు ఇతరులకు వివాహ సంబంధ బాంధవ్యాలను పరిచయం చేయడం. వివాహం నిశ్చయము అయ్యాక ఆయా కుటుంబాలు హాస్టల్ విద్యార్థులకు / పేద విద్యార్థులకు పుస్తకాలు గానీ, మంచి ఆహారాన్ని అందించేలా చూడడం.
3. స్నేహా వాణి: స్నేహా క్లబ్ నిర్వహించే సేవా కార్యక్రమాలను మరియు సభ్యులకు సంబంధించిన కవితలు, గేయాలు ప్రచురించి సాహిత్యం వైపు, సేవ వైపు ప్రోత్సహించడం కోసం ప్రారంభించిన తెలుగు మాసపత్రిక.
4. స్నేహా మ్యాక్స్: ప్రజల నుంచి అధిక వడ్డీకి అంటే 12 % నుండి 16% వరకు డిపాజిట్లు సేకరించి పేద ప్రజలకు అదే వడ్డీ రేటుతో అప్పులు ఇచ్చి వారి ఆర్థిక అభివృద్ధికి సహకరించడం.
5. స్నేహా స్పూర్తి చిట్ ఫండ్స్ : సభ్యులకు ఇచ్చే లాభాలను సభ్యులకు ఇస్తూ కంపెనీకి వచ్చే లాభాలను సేవా కార్యక్రమాలకు వాడుతున్న ప్రపంచ ఏకైక సంస్థ.
6. స్నేహా టీవీ : వికేంద్రీకరణ పద్ధతిలో ప్రతి ఒక్కరినీ మీడియా అధిపతులుగా చేసి ప్రజల పక్షాన నిలుస్తున్న ఏకైక టీవీ ఛానల్.
7. ప్రజాపాలన: విలేకరులను ఆయా ప్రాంతాలలో వికేంద్రీకరణ పద్ధతిలో పత్రికాధిపతులుగా చేయాలనే సంకల్పంతో ప్రారంభించిన తెలుగు దిన పత్రిక.
8. అంబేడ్కర్ టీవీ ( మాస్టర్ కీ టీవీ ఛానల్) : ప్రపంచంలో మొట్టమొదటి సారిగ వికేంద్రీకరణ పద్ధతిలో ప్రత్యేకంగా బహుజనుల సమస్యల మీద ఏర్పాటు చేస్తూ ప్రతి బహుజనుడిని భాగస్వామిని చేస్తున్న ఏకైక మీడియా సంస్థ.
9. రైతు ఉత్పత్తి సంస్థ ( ఫార్మర్స్ ప్రోడక్ట్స్ కంపెనీ): చిన్న, సన్నకారు రైతులయిన బహుజనులకు నాణ్యమైన విత్తనాలను, ఎరువులను సరసమైన ధరలకే అందించి వారి ఉత్పత్తులను గిట్టుబాటు ధరలకే అందేలా చేయడం.
10. మెర్కాన్ ఇండియా: సభ్యులందరికి డిస్కౌంట్ ధరలకే మెడిసిన్స్, ఇతర వైద్య సేవలను వారి ఇంటివద్దకే ( డోర్ స్టెప్ ) అందించడం.
11. 9స్టార్ ప్రొడక్ట్స్: నాణ్యమైన పచ్చళ్ళు మరియు ఇతర ఆహార ఉత్పత్తులను ఆన్ లైన్ లో బుక్ చేసుకుంటే సరసమైన ధరలకే అందించబడును.
12. మై డాక్టర్ ఛాయిస్: తెలుగు రాష్ట్రాలలో గల డాక్టర్లను అందరినీ వారి వారి విభాగాల వారిగా ఆయా ప్రాంతాల వారిగా డాక్టర్స్ వివరాలను వెబ్ సైట్ లో పొందుపరచడం.
13. స్నేహా హౌసింగ్: సభ్యులందరికీ మార్కెట్ ధరకంటే తక్కువ ధరకే ఇళ్లను (హౌసెస్) , ఇళ్ల స్థలాల ( హౌసింగ్ ప్లాట్స్)ను అందించడం.
14. అంబేడ్కర్ రాజనీతి మూవ్ మెంట్: బహుజన సమస్యలను డిమాండ్స్ రూపంలో మండల, అసెంబ్లీ, జిల్లా స్థాయిల్లో చర్చా కార్యక్రమాలు నిర్వహించి బహుజనుల్లో అవగాహన కల్పించడం. ఈ డిమాండ్స్ ను ఒప్పుకునే వారిని సభ్యులుగా చేర్చుకుని డిమాండ్స్ సాధన కోసం ప్రభుత్వం మీద ప్రెజర్ గ్రూప్‌గా తయారు కావడం.
15. బహుజన బిజినెస్ పేజెస్ (ఎల్లో పేజెస్): బహుజన సాహిత్యం మీద రచయితలు రాసిన, ముద్రించిన పుస్తకాలు, బహుజనులు తయారు చేసిన వస్తువులు, బహుజనుల హీరోల , బహుజన డాక్టర్స్, లాయర్స్, బిల్డర్స్, ఆర్కిటెక్ట్, ఆర్టిస్ట్స్ సేవల వివరాలు, ఎన్జీవోలు, ప్రభుత్వ జీవో లు తదితర అంశాలను వెబ్ సైట్ లో పొందుపరచడం.
16. బహుజన బజార్: బహుజన సాహిత్యాన్ని కోరుకునే ప్రతి ఒక్కరికి వారి ఇంటికే చేర్చాలనే సంకల్పంతో అమెజాన్, ఫ్లిప్ కార్ట్ లాగా బహుజన సాహిత్యాన్ని ఆన్ లైన్ లో బుక్ చేసుకుంటే వారికి చేర్చడం. అదే విధంగా బహుజనులు తయారు చేసే ప్రొడక్ట్స్ ను బహుజనులు సపోర్ట్ చేసుకుంటే బహుజన వ్యాపారుల అభివృద్ధితో పాటు బహుజనుల ఐక్యత దేశాభివృద్ధి సాధించవచ్చు.

స్నేహా గ్రూప్ ఆఫ్ ఆర్గనైజేషన్స్

www.bahujanabusinesspages.com www.bahujanabazar.in

# మూడురోజుల్లో తేల్చకుంటే మా నిర్ణయం ప్రకటిస్తాం



మంచిర్యాల బ్యూరో, నవంబర్06, ప్రజాపాలన : అసలే హుజూరాబాద్ ఉపఎన్నికలో ఓటమితో తీవ్ర నిరాశలో వున్న తెలంగాణ కాంగ్రెస్‌కు మరో షాక్ తగిలింది. కాంగ్రెస్ పార్టీ జెండాలు మోసే కార్య కర్తలకు గుర్తింపు లేకుంటే పార్టీ బ్రతకదని మాజి ఎమ్మెల్సీ ప్రేమ్ సాగర్ రావు అన్నారు. శనివారం మంచిర్యాల గార్డెన్స్ లో ఉమ్మడి జిల్లా కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మొన్నటి వరకు కాంగ్రెస్ సచ్చిపోతుందని పార్టీ కి దూరం ఉన్నవారు ఇంద్రవెల్లి సభతో మళ్ళీ రోడ్డుపైకి వచ్చి మేము కాంగ్రెస్ నాయకులం అంటూ చెప్పుకుంటున్నారని అన్నారు. మహేశ్వర రెడ్డి,ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జ్ డీసీసీ ప్రెసిడెంట్ లు వారికి నచ్చిన వారికి ,కొత్తగా పార్టీ లోకి వచ్చిన వారికి పదవులు కట్టబెడుతున్నారని అన్నారు. వీరి చర్యద్వారా కాంగ్రెస్ ను నమ్ముకొని ఏండ్లుగా జెండాలు మోస్తున్న వారికి అన్యాయం జరుగుతుందని ఇలా అయితే పార్టీ కి నష్టం జరుగుతుందని అన్నారు. నేను ఒంటి చేత్తో ఇంద్రవెల్లి సభ నిర్వహిస్తే ఆ సభ ద్వారా కాంగ్రెస్ కు పునర్వైభవం వచ్చిందన్నారు. అలాంటిది నాతో నడిచిన కార్యకర్తలకు ఆదిలాబాద్, నిర్మల్ జిల్లాల్లో అన్యాయం జరిగితే సహించేది లేదని,ఆదిలాబాద్ ఇంచార్జ్ డీసీసీ అధ్యక్షునిపై చర్యలు తీసుకొని జెండా మోసిన కార్యకర్తలకే పదవులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అధిష్ఠానం 10 వ తేదీ లోపు సీనియర్ కార్యకర్తలకు పదవులు ఇవ్వక పోతే 11వ తేదీన ఉమ్మడి జిల్లా నుండి వేలాది మంది కార్యకర్తలతో గాంధీ భవన్ కు వెళ్లే ఆలోచనలో ఉన్నట్లు,తరువాత మా నిర్ణయం మేము తీసుకుంటామని అల్టిమేటం ఇచ్చారు. ఉమ్మడి జిల్లాలో 10 మంది ఎమ్మెల్యేలను గెలిపించుకునే కెపాసిటీ తనకుందన్నారు. ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ ఆదిలాబాద్ ఇంచార్జ్ డీసీసీ ప్రెసిడెంట్ సాజిద్ ఖాన్ తన బంధువులకు పదవులు కట్టబెడుతున్నారన్నారు. 20 ఏళ్లుగా ఉమ్మడి జిల్లాలో కాంగ్రెస్ పార్టీని కాపాడుతున్న ప్రేమ్ సాగర్ రావు కు పీసీసీ లో పదవి ఇవ్వక పోతే వేము పార్టీ కి రాజీనామా చేసేందుకు కూడా సిద్ధమైనట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గండ్రత్ సుజాత,గణేష్ రాథోడ్,డాక్టర్ అశోక్, జెడ్పిటిసి లు గణేష్ రెడ్డి,మల్లపెల్లి నర్సయ్య ,ఉమ్మడి జిల్లా కాంగ్రెస్ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## ఆకలినైనా భరిస్తాం..ఆత్మగౌరవాన్ని వదులుకోం

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్రంలో కల్వకుంట్ల రాజ్యాంగం అమలవుతుందని ఆరోపించారు ఈటల రాజేందర్. ప్రజలను బానిసలుగా చేసుకొని పాలనసాగిస్తున్నారని అన్నారు.. హుజురాబాద్ లో గెలిచేందుకు 2,500 కోట్లు ఖర్చు చేశారన్నారు. ఆ డబ్బంత ఎక్కడి నుంచివచ్చిందని నిలదీశారు.. తెలంగాణలో ఆటమొదలైందన్నారు ఈటల.. 2023లో బీజేపీ అధికారంలోకి రాబోతుందన్నారు. కేసీఆర్ నిరంకుశ పాలనకు ప్రజలు చరమగీతం పాడబోతున్నారని చెప్పారు. బీజేపీ స్టేట్ ఆఫీసులో బండి సంజయ్ ఆధ్వర్యంలో ఈటల రాజేందర్ కు సన్మాన సభ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, మాజీ ఎంపీ, బీజేపీ సీనియర్ లీడర్ వివేక్ వెంకట స్వామి, విజయశాంతితో పాటు పలువురు బీజేపీ నేతలు హాజరై మాట్లాడారు. అంతకు ముందు శామీర్ పేట నివాసం నుంచి ర్యాలీగా గన్ పార్క్ కు చేరుకున్న ఈటల రాజేందర్ కు వివేక్ వెంకటస్వామి ఘనస్వాగతం పలికారు.. బండి సంజయ్ తో కలిసి అమరవీరుల స్థూపానికి నివాళులర్పించారు ఈటల. అసెంబ్లీ ముందున్న పటేల్ విగ్రహానికి పూలమాలవేశారు..తర్వాత ర్యాలీగా బీజేపీ స్టేట్ ఆఫీస్ కు చేరుకున్నారు.. ఈ కార్యక్రమంలో పెద్దసంఖ్యలో బీజేపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆర్టీసీ ఛార్జీల

## ఆర్టీసి వడ్డన రంగం సిద్ధం !

(మొదటి పేజీ తరువాయి)

పరిస్థితిని వివరించారు. వచ్చే కేబినెట్ మీటింగ్‌లోగా ప్రతిపాదనలు ఇవ్వాలని ముఖ్యమంత్రి సూచించారు. దీంతో..అధికారులు ఏ మేర పెంచితే..ఎంత మేర నష్టం భర్తీ అవుతుందనే అంశం పైన సీఎంఓకు రిపోర్ట్ ఇచ్చారు. ఒకటి రెండు రోజుల్లోనే సీఎం దీనిపైన ఆర్టీసీ ఉన్నతాధికారులతో సమావేశం అయ్యే అవకాశం ఉందని చెబుతున్నారు. ఈ క్రమంలో ఛార్జీల పెంపు తప్పనిసరి అని తెలుస్తోంది. వచ్చేవారంలో ధరల పోటు ఉంటుందని సమాచారం.

## ఎన్‌సీఏ డైరెక్టర్‌గా వీవీఎస్ లక్ష్మణ్..!

(మొదటి పేజీ తరువాయి)

అంగీకరిస్తే, భారత క్రికెట్ భవిష్యత్తుకు ఢోకా ఉండదని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఈ నేపథ్యంలో లక్ష్మణ్ సమాధానంపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. కాగా, భారత క్రికెట్ మరింత వైభవాన్ని సంతరించుకోవాలంటే.. మాజీలు తమ అనుభవాల్ని పంచుకోవాల్సి ఉంటుందని బీసీసీఐ బాస్ ఇటీవలే వ్యాఖ్యానించిన సంగతి తెలిసిందే.

## కదులుతున్న చైనా పునాదులు, రియాలిటీ రంగంలో మరో దెబ్బ



చైనా,నవంబర్ 6 (ప్రజాపాలన ప్రతినిధి) చైనా ఆర్థిక మూలాలు ఒక్కొక్కటిగా దెబ్బతింటున్నాయి. ముంచుకొచ్చిన వరదలు, ఆహారం సంక్షోభం, ఇతర దేశాలు చైనాపై విధించిన వ్యాపారపరమైన ఆంక్షలు, పేట్రోగిపోతున్న కరోనాతో పాటు రియాలీ రంగంలో తలెత్తిన సంక్షోభం ఆ దేశ ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేస్తున్నాయి. డ్రాగన్ కంట్రీ జీడీపీలో 29శాతంగా ఉన్న రియాలటీ రంగం కుదేలవుతుంది. ఇప్పటికే రియల్ ఎస్టేట్ రంగంలో చైనాలో అతిపెద్ద సంస్థల్లో ఒకటిగా ఉన్న ఎవర్ గ్రాండ్ డీఫాల్టర్ జాబితాలో చేరింది. తాజాగా మరొక రియల్ ఎస్టేట్ డెవలపర్ కైసా గ్రూప్ డిఫాల్టర్‌గా మిగిలిపోనున్నట్లు కథనాలు వెలుగులోకి వచ్చాయి. ఈ తాజా పరిణామాలతో చైనా పునాదులు కదిలిపోతున్నాయని ఆర్థిక నిపుణులు అభిప్రాయం వ్యక్తం చేస్తుండగా.. రియాలిటీ రంగంలో ఒడిదుడుకులు చూస్తుంటే అవి నిజమనిపిస్తున్నాయి.

## హైదరాబాద్ లో సైకో కిల్లర్స్

హైదరాబాద్, నవంబర్ 6:సంచలనం సృష్టించిన వరుస హత్యల కేసును హైదరాబాద్ నగర పోలీసులు ఛేదించారు. చెప్పిన మాట వినలేదని ప్రాణాలు తీస్తున్న సైకో కిల్లర్ను అరెస్ట్ చేసిన నగర పోలీసులు రిమాండ్కు తరలించారు. చిన్నప్పటి నుండి తండ్రి వేధింపుల భరించలేక ఇంటి నుంచి పారిపోయిన ఓ వ్యక్తి.. చెడు అలవాట్లకు బానిసై తన అవసరాల కోసం హత్యలకు పాల్పడుతున్నట్లు పోలీసులు తెలిపారు. పెళ్లై అయిదురు పిల్లలు ఉన్నా.. వారిని వదిలి.. పక్క రాష్ట్రం నుండి హైదరాబాద్ నగరానికి వచ్చి సిరియల్ కిల్లర్గా మారాడు. నగరంలో అర్ధరాత్రి పూట సంచరిస్తూ.. తెలిసిన వారిని బెదిరిస్తాడు.. మాట వినక పోతే రాళ్లతో మోది అత్యంత దారుణంగా హతమారుస్తాడని పోలీసులు తెలిపారు. ఇలా ఒకరు కాదు ఇద్దరు కాదు.. ఏకంగా నలుగురిని అకారణంగా చంపిన కిరాతకుడిని నగర పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్కు పంపారు.కర్ణాటకకు చెందిన మహ్మద్ ఖదీర్ తన 15వ సంవత్సరంలోనే తండ్రి హింసలు భరించలేక ఇంట్లో నుండి పారిపోయి హైదరాబాద్ నగరానికి చేరుకున్నారు. ఇలా నగరంలోని ఆటో నడుపుతూ.. అడ్డకూలీగా పని చేస్తూ జీవనం కొనసాగిసించాడు. ఈ క్రమంలోనే ఖదీర్కు పెళ్లి కూడా అయింది. అయిదుగురు పిల్లలు కూడా ఉన్నారు. కాని ఖదీర్ కొద్ది రోజుల తర్వాత సైకోగా మారాడు. తన పిల్లలు, భార్యను వదిలి ఫుట్పాత్ జీవితానికి వచ్చాడు. చిల్లర పనులు చేస్తూ.. రాత్రిపూట నాంపల్లిలోని ఏక్ మినార్ వద్ద ఫుట్పద్ద నిద్రిస్తూ జీవనం కొనసాగిస్తున్నాడు. ఈక్రమంలోనే తన అవసరాలను తీర్చుకునేందుకు సైకో మారాడు. అంతేకాదు పలువురి ప్రాణాలు తీస్తూ వారి నుంచి అందినకాడికి దోచుకుంటున్నట్లు పోలీసులు వెల్లడించారు. ఖదీర్ ఇలా.. గత నెల 15న నగరంలోని ముర్గి మార్కెట్ పరిధిలోని ఓ బిచ్చగాడు నిద్రిస్తుండగా.. అతని జేబులో నుండి చిల్లర డబ్బులు దొంగిలించేందుకు ప్రయత్నించాడు. అదే సమయంలో ఇద్దరి మధ్య తోపులాట జరిగింది. దీంతో ఆ బిచ్చగాడిని బలంగా నేలకు నెట్టెయడంతో వెన్నుపూస విరిగి మృతి చెందాడు. అనంతరం గత నెల 31న అర్ధరాత్రి మద్యంలో మత్తులో ఖదీర్ ఓ వ్యక్తి వద్దకు వెళ్లి ముందుగా అగ్గిపెట్టె అడిగాడు. ఆ తర్వాత డబ్బులు డిమాండ్ చేశాడు. ఇవ్వకపోవడంతో అక్కడే ఉన్న సిమెంట్ దిమ్మెతో తలపై మోదాడు. దీంతో ఆ వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. అనంతరం మృతిడి జేబులో ఉన్న 100 రూపాయలతో పాటు మద్యం సీసా తీసుకుని పారిపోయాడు. ఇక, అదే రోజు నాంపల్లిలో తనకు తెలిసిన ఖాజా అనే ఆటో డ్రైవర్ వద్దకు వెళ్లి ఆటోలో పడుకోవడానికి అవకాశం ఇవ్వాలని అడిగాడు. అందుకు ఆటో డ్రైవర్ నిరాకరించడంతో. క్షణం ఆలోచించకుండా. రాయితో మోది ఖాజాను సైతం హత్య చేశాడు.ఇదిలావుంటే, 15 రోజుల్లో ముగ్గురు వ్యక్తులు హతమవడం హైదరాబాద్ నగరంలో సంచలనంగా మారింది. ఇదే విషయాన్ని సీరియస్గా తీసుకున్న పోలీసులు దర్యాప్తు వేగవంతం చేశారు. ఎట్టకేలకు దొరకుండా తప్పించుకు తిరుగుతన్న ఖదీర్ చివరకు నాంపల్లిలోని ఓ హ్పటల్ వద్ద అపస్మారక స్థితిలో పడిపోవడంతో స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. ఈ మేరకు ఘటనాస్థలానికి చేరుకున్న పోలీసులు నిందితుడిని గుర్తించి అరెస్ట్ చేశారు. తమదైనశైలిలో విచారణ చేపట్టడంతో అసలు మూడు హత్యలకు సంబంధం ఉన్నట్లు తేలిపోయింది. దీంతో కేసు నమోదు చేసుకున్న పోలీసులు నిందితుడిని రిమాండ్కు తరలించారు

## మారని చైనా... వైఖరి

డ్రాగన్ కుట్రలు మరోసారి బయటపడ్డాయి. భారత్పై చైనా కుట్రలను గుర్తించింది అంతర్జాతీయ సమాజం. చైనా సైన్యం హద్దు దాటి ప్రవర్తిస్తోందని మరోసారి స్పష్టమైంది. భారత్-చైనా సరిహద్దుల్లో ఉద్రిక్తతలు కొనసాగుతున్న నేపథ్యంలో ఆసక్తికర విషయాలు వెల్లడయ్యాయి. అమెరికా రక్షణశాఖ విడుదల చేసిన వార్షిక నివేదికలో కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. వాస్తవాధీన రేఖ దాటి వచ్చి అరుణాచల్ ప్రదేశ్లో 100 ఇళ్లతో కొత్త గ్రామాన్ని సృష్టించుకుంది చైనా. దీనికి సంబంధించిన నివేదికను యూఎస్ కాంగ్రెస్కు సమర్పించింది అమెరికా రక్షణ శాఖ.భారత భూ భాగంగా గుర్తించిన ప్రాంతంలోనే చైనా ఈ నిర్మాణం చేపట్టడం గమనార్హం. మెక్మోహన్ రేఖకు దక్షిణాన భారత సరిహద్దుల్లో ఈ గ్రామం నిర్మించారని బయటపడింది. అరుణచల్ప్రదేశ్లో డ్రాగన్ దేశం ఒక గ్రామాన్నే నిర్మించి న విషయంపై శాటిలైట్ చాయాచిత్రం ఆధారంగా ఓ జాతీయ మీడియా ఈ ఏడాది ప్రారంభంలో ఓ వార్తా కథనం ప్రచురించింది. 2020లో పీపుల్స్ రిపబ్లిక్ ఆఫ్ చైనా, ఎల్ఏటీ తూర్పు సెక్టార్లో టిబెట్ అటానమస్ రీజియన్, భారత్లోని అరుణాచల్ ప్రదేశ్ మధ్య వివాదాస్పద భూభాగంలో 100 ఇళ్లతో ఓ గ్రామాన్ని నిర్మించింది అని ఓ నివేదిక వెల్లడించింది. ఈ గ్రామం అరుణాచల్ ప్రదేశ్లోని ఎగువ సుబాన్సిరి జిల్లాలోని సారి చు నది ఒడ్డున ఉంది.ఈ ప్రాంతం 1962 యుద్ధానికి ముందు కూడా భారతదేశం- చైనా సైనికుల మధ్య ఘర్షణలను దారితీసింది. చైనా పదేళ్లకు పైగా ఈ ప్రాంతంలో చిన్న సైనిక స్థావరాన్ని నిర్వహిస్తోంది. అయితే భారత భూభాగంలోకి మరింత చొచ్చుకొని 2020లో అది పూర్తి స్థాయి గ్రామాన్ని నిర్మించుకుంది. అంతేకాకుండా అదే ప్రాంతంలో రహదారి నిర్మాణాలు కూడా ఏర్పాటు చేస్తోంది డ్రాగన్ దేశం. సరిహద్దు ఉద్రిక్తతలను తగ్గించడానికి దౌత్య, సైనిక చర్చలు కొనసాగుతున్నప్పటికీ, ఎల్ఏసీ వద్ద చైనా వ్యూహాత్మక చర్యలను కొనసాగిస్తోందని వెల్లడించింది అమెరికా నివేదిక. కేవలం భారత్తోనే కాదు, ఇతర దేశాల తోనూ కయ్యానికి కాలు దువ్వుతోంది. చైనా. ఇటీవలే తైవాన్ దేశంలోని అనుమతి లేకుండా యుద్ధ విమానాలు పంపింది డ్రాగన్ దేశం. మరో వైపు డ్రాగన్ కంట్రీలో ఓ వైపు ఆహార సంక్షోభం ఎదుర్కొంటున్నట్లు వార్తలు వినిపిస్తున్న నేపథ్యంలో ఇపుడు మరో ప్రతికూల పరిస్థితిని ఎదుర్కొంటున్నట్లు తెలుస్తోంది. చైనాలోని ఉన్న ప్రతికూల పరిస్థితుల నేపథ్యంలో ఒకొక్కటిగా విదేశీ టెక్ దిగ్గజ కంపెనీలు వెళ్లిపోతున్నాయి. విదేశీ సాంకేతిక సంస్థలు చైనా లో తమ కార్యకలాపాలను నిర్వహించలేమంటూ ఉపసంహరించు కుంటున్నాయి. ఫోర్ట్నైట్, యాహూ, లింక్డ్ఇన్ లతో సహా అనేక ఇతరులు భారీ కంపెనీలు చైనా నుండి నిష్క్రమిస్తున్నాయి. తాము ఇక చైనాలో కార్యక్రమాలను నిర్వహించలేమని అక్కడ నెలకొన్న పరిస్థితులే కారణమని యాహు పేర్కొంది.చైనాలో పనిచేస్తున్న పాశ్చాత్య కంపెనీలకు అనిశ్చితి ఏర్పడింది. చైనా అతి పెద్ద మార్కెట్ అయినప్పటికీ కొత్త చట్టం లోబడి పనిచేయాల్సి రావడం టెక్ కంపెనీలకు ముళ్ళమీద పనిచేస్తున్నట్లు ఉందని మార్కెట్ నిపుణుల వ్యాఖ్య. నిజానికి యాహూకి చెందిన చాల సర్వీసులను చైనా ఇప్పటికే నిలిపివేసింది. అయితే ఇప్పుడు పూర్తి స్థాయిలో చైనా నుంచి యాహు తొలగింది. ఇప్పటికే అమెరికన్ టెక్ దిగ్గజం గూగుల్ చైనా నుంచి తప్పుకుంది. మైక్రోసాఫ్ట్కి చెందిన ప్రొఫెషనల్ నెట్వర్కింగ్ ప్లాట్ఫాం లింక్డ్ఇన్ సైతం తమ సైట్ను చైనాలో క్లోజ్ చేస్తున్నామని అక్టోబర్ లో తెలిపింది. చైనాలోని దేశీ దిగ్గజాలు సహా టెక్నాలజీ కంపెనీలపై నియంత్రణను ప్రభుత్వం ఇటీవలి కాలంలో మరింతగా పెంచుతోంది. ఇక సాంకేతికత, వాణిజ్యంపై అమెరికా ? చైనా మధ్య జరుగుతున్న గొడవలు కూడా ఈ పరిణామాలకు కారణమని తెలుస్తోంది.

## ఉద్యోగాల సంగతేంటీ..?

హైదారాబాద్, నవంబర్ 6 :చదివిన చదువుకు తగిన ఉద్యోగం కావాలని నిరుద్యోగులు కోరుకుంటారు. కానీ వారి ఆశలు ఆవిరవుతున్నాయి. తెలంగాణలో ఇప్పటివరకూ సరైన ఉద్యోగాల భర్తీ జరగలేదు. నిధులు, నీళ్ళు, నియామకాల కోసం తెలంగాణ ఉద్యమం జరిగింది. తెలంగాణ ఏర్పడి ఏడేళ్ళు అవుతోంది. వయసు మీదపడుతోంది. కుటుంబాల్లో ఆర్థిక ఇబ్బందులు నిరుద్యోగులకు ఇబ్బందిగా మారాయి. దీనికి తోడు చిన్నాచితకా ఉద్యోగాలు చేద్దామన్నా కరోనా మహమ్మారి వల్ల అవి కూడా కుదరడం లేదు.రాష్ట్రంలోని రెండేళ్లుగా ఎదురుచూస్తున్న జంబో ఉద్యోగ ప్రకటన ఇంకెప్పుడు అంటూ నిరుద్యోగులు అసహనంతో వున్నారు. రాష్ట్రపతి నూతన ఉత్తర్వుల మేరకు ఖాళీల భర్తీకి గత రెండేళ్లుగా కొనసాగుతున్న కసరత్తు ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదు. కొత్త మల్టీజోన్లు, జోన్లు, జిల్లాల వారీగా పోస్టుల వర్గీకరణ ఇటీవల పూర్తయినా, ఆ మేరకు ఉద్యోగుల సర్దుబాటుపై ఇంకా నిర్ణయం జరగకపోవడంతో అడుగులు ముందుకు పడటం లేదు. టీఎస్పీఎస్సీ వద్ద ఉద్యోగాల కోసం రిజస్టరైన దాదాపు 25 లక్షల మంది ఉద్యోగార్థులు ప్రకటనల కోసం ఎదురుచూస్తున్నారని అంచనా.ప్రభుత్వ ఉద్యోగాలపై ఆశతో సన్నద్ధమవుతున్న నిరుద్యోగులకు గరిష్ఠ వయోపరిమితి దాటిపోతోంది. రాష్ట్రంలో రెండేళ్లలో వ్యవసాయ, పశువైద్య వర్సిటీల్లో సహాయకుల పోస్టులు మినహా కొత్త కొలువుల ప్రకటనలు రాలేదు. పోలీసు విభాగంలో 19 వేల ఉద్యోగాలు ఖాళీ. కానీ వాటి భర్తీకి ఎలాంటి ప్రకటనలు వెలువడకపోవడం నిరుద్యోగుల్ని కలచివేస్తోంది. 2018లోనే దాదాపు 150 పోస్టులతో తొలి తెలంగాణ గ్రూప్-1 ప్రకటనకు ఏర్పాట్లు పూర్తయినా కొత్తజోన్లు, మల్టీజోన్ల పేరిట నిలిచిపోయింది. గతంలోనే గుర్తించిన గ్రూప్-2, గ్రూప్-3 ఇతరత్రా 1949 పోస్టుల ప్రతిపాదనలు సవరించాలని 2018లో టీఎస్పీఎస్సీ వెనక్కి పంపించింది.టీఎస్పీఎస్సీ పరిధిలో నిలిచిన గ్రూప్-1, గ్రూప్-3 ప్రకటనలకు అత్యంత ప్రాధాన్యం కింద వెంటనే వెలువరించాలని కమిషన్ లక్ష్యంగా పెట్టుకున్నా.. ప్రభుత్వం నుంచి ప్రతిపాదనలు రాలేదు. ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న నిరుద్యోగులు 2022లోనైనా ఖాళీల భర్తీకి నోటిఫికేషన్లు వస్తాయని, పోటీపరీక్షల్లో పాల్గొని మంచి ఉద్యోగం సంపాదించాలని ఆశగా ఎదురుచూస్తున్నారు. కానీ ఆశలు నెరవేరడం లేదు. ప్రతిసారీ అధికార టీఆర్ఎస్ పార్టీ సభల్లో ఉద్యోగాల ప్రకటన వుంటుందని ఆశలు చూపిస్తారు. కానీ అవి కార్యరూపం దాల్చకపోవడంతో నిరుద్యోగులు తీవ్ర నిరాశతో వుంటున్నారు.

## అస్సోం భాదితులకు అండగా నిలిచిన ఎమ్మెల్యే చిరుమర్తి

నార్కెట్ పల్లినవంబర్ 6 (ప్రజాపాలన ప్రతినిధి) బస్సు డ్రైవర్ ఘరానా మోసంతో నార్కట్ పల్లి లో చిక్కుకుపోయిన అస్సోం, బీహార్ రాష్ట్రాలకు చెందిన 64 మంది వలస కూలీలకు నకిరేకల్ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య గారు అండగా నిలిచారు. కేరళ నుంచి అస్సోం, బీహార్ రాష్ట్రాలకు బయలుదేరిన వలస కూలీలు ప్రయివేటు ట్రావెల్స్ కు చెందిన బస్సు డ్రైవర్ ఘరానా మోసంతో వారు నార్కట్ పల్లి పట్టణంలో చిక్కుకుపోయారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య స్థానిక ఎస్సై తో మాట్లాడి వారికి శుక్రవారం రాత్రి బస ఏర్పాటు చేయించారుజ శనివారం రోజు ఉదయం వారిని పట్టణ కేంద్రంలోని జి.ఎస్.ఆర్ ఫంక్షన్ హాల్ లో వారిని పరామర్శించారు. సంఘటనా తీరుపై ఆయన ఆరా తీశారు. డ్రైవర్ మోసం చేసిన తీరుపై ఆయన విచారం వ్యక్తం చేసి వారికి ధైర్యం కలిపించారు. వారికి ఉదయం అల్పాహారం ఏర్పాటు చేయించి, మధ్యాహ్న భోజన ఏర్పాట్లను సిద్ధం చేయాల్సిందిగా వారి సిబ్బందికి ఆదేశించారు. వారి గమ్యస్థానాలకు సురక్షితంగా చేరుకునేలా అవసరమైన రవాణా ఏర్పాట్లను చేయించి భాదితులకు అండగా నిలిచారు. ఎమ్మెల్యే చిరుమర్తి ఔదార్యానికి భాదితులు ఆనందం వ్యక్తం చేస్తూ, కృతజ్ఞతలు తెలిపారు.

## జై భీమ్ వివాదంపై స్పందించిన ప్రకాష్ రాజ్



హైదరాబాద్,నవంబర్ 6 (ప్రజాపాలన ప్రతినిధి) సూర్య హీరోగా తెరకెక్కిన " జై భీమ్" సినిమా హిట్ టాక్‌తో దూసుకుపోతోంది. అభిమానుల మన్ననలు పొందడంతో పాటు, విమర్శకుల ప్రశంసలను కూడా ఈ సినిమా సొంతం చేసుకుంది. ఈ చిత్రంలోని చెంప దెబ్బ సీన్‌పై దుమారం రేగిన సంగతి తెలిసిందే. హిందీ మాట్లాడే ఒక వ్యక్తి చెంప మీద ప్రకాష్ రాజ్ కొట్టి తమిళంలో మాట్లాడామని చెబుతాడు. హిందీ మాట్లాడే ప్రజలందరూ ఈ సీన్‌ను వ్యతిరేకిస్తున్నారు. తమ భాషాను అపహాస్యం చేయడానికే ఈ సీన్‌ను చిత్రంలో పెట్టారని వారు ఆరోపిస్తున్నారు. అందువల్ల ఆ సీన్‌ను చిత్రం నుంచి తొలగించాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

## ఆసక్తిరేపుతున్న యోగి కామెంట్స్

లక్నో, నవంబర్ 5:ఉత్తరప్రదేశ్లో వచ్చే ఏడాది అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి? మరోసారి అధికారాన్ని నిలబెట్టుకోవాలన్న ప్రణాళికలతో ముందుకు కదులుతోంది బీజేపీ.. ఇదే సమయంలో.. ఓ వైపు ప్రియాంక నేతృత్వంలో కాంగ్రెస్, మరోవైపు అఖిలేష్ యాదవ్ నాయకత్వంలో ఎస్పీ, మాయావతి నేతృత్వంలో బీఎస్పీ.. ఇలా ఎవరి ప్రయత్నాల్లో వారు ఉన్నారు.. ఇక, సీఎం యోగి ఆదిత్యానాథే మరోసారి సీఎం అవుతారనే ప్రచారం కూడా ఉంది.. అంతేకాదు.. మోడీ తర్వాత అంతటి చరిష్మా ఉన్న యోగియే నంటూ కొంతకాలం ప్రచారం సాగింది.. కానీ, శుక్రవారం రోజు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు సీఎం యోగి..2022 అసెంబ్లీ ఎన్నికల్లో తాను పోటీ చేసే అంశంపై బీజేపీ నిర్ణయం తీసుకుంటుందన్నారు.. ఇక, ఆ తర్వాతే ఎన్నికల బరిలో దిగుతానని ప్రకటించారు. పార్టీ నిర్ణయం తర్వాతే తాను ఏ స్థానం నుంచి పోటీ చేసే విషయంపై స్పష్టత వస్తుందన్న యోగి ఆదిత్యానాథ్.. ఏ స్థానం నుంచి ఎవరు పోటీ చేయాలనేది బీజేపీ పార్లమెంటరీ బోర్డు నిర్ణయిస్తుందని స్పష్టం చేశారు. మరోవైపు.. గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చామని తెలిపిన ఆయన.. రాష్ట్రంలో పరిస్థితి శాంతియుతంగా ఉందని.. ప్రభుత్వ పథకాలు అర్హులకు అందిస్తున్నామని వెల్లడించారు.

## ఆర్టీసీ కార్యాలయాన్ని తనిఖీ చేసిన సజ్జనార్

నల్గొండ,నవంబర్ 6 (ప్రజాపాలన ప్రతినిధి) నల్లగొండ జిల్లా కేంద్రంలోని "ఆర్టీసీ రీజియన్" కార్యాలయాన్ని ఆ సంస్థ ఎండి "సజ్జనార్" తనిఖీ చేశారు. అనంతరం.. రీజియన్ కార్యాలయ అధికారులు, సిబ్బంది, ఆయా డిపోల మేనేజర్లతో సమీక్ష నిర్వహిస్తున్నారు. నల్లగొండ రీజియన్ పరిధిలో దాదాపు ఎనిమిది వందల వరకు ఆర్టీసీ బస్సులు ఉండగా.. మరో 200 వరకు ప్రైవేటు అద్దె బస్సులు తిరుగుతున్నాయి ఉద్యోగులు, సిబ్బంది జీతభత్యాలు.. బస్సుల మెయింటినెన్స్ సహా డిపోలో వ్యాపార సముదాయాల నుంచి వచ్చే ఆదాయం ఇంకా ఏ రకంగా అదనంగా ఆదాయాన్ని సమకూర్చుకోవచ్చు.. అనే కోణంలో సంబంధిత రీజినల్ మేనేజర్ డిపో మేనేజర్ లతో సంస్థ ఎండి సజ్జనార్ సమీక్ష జరిపారు.

## అపరంజి దశదిన కర్మ కు హాజరైన డాక్టర్ కోటా రాంబాబు



ఎర్రుపాలెం నవంబర్ 6 ప్రజా పాలన ప్రతినిధి: మండలంలోని తక్కెళ్ళపాడు గ్రామంలో ఇటీవల మరణించిన కూరపాటి సౌలు మాతృమూర్తి అపరంజి దశదినకర్మ కు హాజరైన దిశా కమిటీ సభ్యుడు, టిఆర్ఎస్ పార్టీ నాయకులు డాక్టర్ కోటా రాంబాబు. అపరంజి చిత్ర పటానికి నివాళులు అర్పించి, కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భవాని చౌదరి, కూరపాటి ప్రభాకర్, కూరపాటి సునీల్,వంగూరి ఆనందరావు, వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

## ప్యాక్స్ ఆధ్వర్యంలో వరిదాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



సారంగాపూర్, నవంబర్ 06 (ప్రజాపాలన ప్రతినిధి):ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లిమిటెడ్ సారంగాపూర్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న ధర్మనాయక్ తండా నాయకపు గూడెం బట్టపెల్లి పోతారం భీమ్ రెడ్డిగూడెం మేడారం తండ వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కోల జమునశ్రీనివాస్ జెడ్పిటిసి మేడిపల్లి మనోహర్ రెడ్డి సంఘ అధ్యక్షులు ఏలేటి నరసింహారెడ్డి ఆయా గ్రామాల సర్పంచులు ఎడ్మాల జయలక్ష్మారెడ్డి భూక్య వరుణ్ రాథోడ్ బుచ్చిమల్లయ్య కొత్తూరి రాజేశ్వరి ఢిల్లీ రామారావు అరే లక్ష్మీ ఎంపీటీసీ భూక్య లావణ్య నాయకులు కొంౘ్ర రాంచందర్ రెడ్డి ఇబ్రహీం జగన్ డైరెక్టర్లు సీఈవో ఎండీ ఇస్మాయిల్ సిబ్బంది భూమేష్ శివ వరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను సంజయ్ కుమార్ ను కలిసిన మండల గౌడ సంఘం కార్యవర్గం



బీరుపూర్, నవంబర్ 06 (ప్రజాపాలన ప్రతినిధి): బీరుపూర్ మండల్ గౌడ సంఘము నూతన కార్యవర్గం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జిల్లా గ్రంధాలయా ఛైర్మన్ డా: చంద్రశేఖర్ గౌడ్ తో కలసి ఎమ్మెల్యే డా: సంజయ్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గాన్ని ఎమ్మెల్యే అభినందించారు. చంద్రశేఖర్ గౌడ్ మాట్లాడుతూ గౌడ సంఘం పలు సమస్యలు గుడుంబ నియంత్రణ తదితర అంశాలపై ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా ఎమ్మెల్యే గుడుంబా నియంత్రణ రెండు రోజుల్లో పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీర్పూర్ గౌడ సంఘం మండల అధ్యక్షులు శీలం రమేష్ గౌడ్ ఉపాధ్యక్షులు చెట్ల రాజుగౌడ్ ప్రధాన కార్యదర్శి గంగాధర్ పూర్ణచందర్ గౌడ సంగం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వ్యర్థముల అవగాహన సమావేశములో పాల్గొన్న మున్సిపల్ చైర్ పర్సన్ డా.బోగ శ్రావణి



జగిత్యాల, నవంబర్, 06 ( ప్రజాపాలన ప్రతినిధి ): పురపాలక సంఘం సమావేశ మందిరంలో మల బురద మరియు సెప్టెజ్ నిర్వహణ అవగాహన నిమిత్తం ఎఎస్ సిఐ నుండి వచ్చిన డా.శశి ప్రియ, డా.శిబిల్ ఆధ్వర్యంలో పట్టణములో బయల్పడు మల వ్యర్థాల వల్ల అనర్థాలు, వాటిని ట్రీట్ మెంట్ చేయు ప్రక్రియపై అవహగన కల్పించినారు. చేర్ పర్సన్ డా. బోగ శ్రావణి మాట్లాడుతూ మల వ్యర్థముల వలన ప్రజల ప్రాణాలకు హానికరం కావున ప్రతి ఇంటికి మరుగు దొడ్డి నిర్మించుకున్నామని అలాగే సెప్టిక్ ట్యాంక్ వ్యర్థములు బహిరంగ ప్రదేశములలో వేయడం కూడా హానికరం కావున మల వ్యర్థములను ట్రీట్ చేయుటకు ఎఫ్ఎస్ టి పి ప్లాంట్ ఏర్పాటు చేసుకున్నమని పట్టణంలో ప్రతి ఇంట్లోని సెప్టిక్ ట్యాంక్ ను క్రమం తప్పకుండా మూడు సంవత్సరాలకు ఒకసారి తప్పకుండా శుభ్రం చేసుకోవాలని, సెప్టిక్ ట్యాంక్ క్లీనింగ్ వాహనాల నిర్వాహకులు వ్యక్తిగత రక్షణ పరికరాలు ఉపయోగించాలని మరియు సెప్టిక్ ట్యాంకులను శుభ్రం చేసిన వ్యర్థాలను నర్సింగపూర్ లోగల మల వ్యర్థాల శుద్ధి కరణ కేంద్రానికి (ఎఫ్ఎస్ టి పి) తరలించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ స్వరూప రాణి, వైస్ చెర్మెన్ గోలి శ్రీనివాస్, గౌరవ వార్డు సభ్యులు కుసరి అనిల్, తోట మల్లికార్జున్, పంబల రాము, పిట్ట ధర్మరాజు, హనుమండ్ల జయశ్రీ, దేవేందర్ నాయక్, కో-అప్షన్ సభ్యులు కొత్తకొండ వజరమ్మ, వడకపురం శ్రీనివాస్, ఏ.ఈ శరన్ తేజ, శానిటరీ ఇన్స్పెక్టర్ అశోక్, విజయ్, రాము, మున్సిపల్ సిబ్బంది, సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ లు పాల్గొనడం జరిగింది.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్రగాయాలు

**స్పందించి రెస్క్యూ టీమ్ ద్వారా హాస్పిటల్ కి తరలించిన డా. కోట రాంబాబు**



మధిర నవంబర్ 6 ప్రజా పాలన ప్రతినిధి : మధిర పట్టణంలో శనివారం నాడు ఫ్లై ఓవర్ బ్రిడ్జిపై బైక్ మీద వస్తున్న తోర్లపాడు గ్రామానికి చెందిన రమేష్ అనే వ్యక్తికి ఎదురుగా వస్తున్న లారీ తగలడంతో తీవ్ర గాయాలయ్యాయి.అటుగా వస్తున్న డాక్టర్ కోటా రాంబాబు గమనించి మానవతా దృక్పథంతో స్పందించి మధిర రెస్క్యూ టీమ్ దోర్నాల రామకృష్ణ మరియు స్థానికుల సహాయంతో వైద్యశాలకు తరలించారు

## ఉప్పల్లో షామా హొటల్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే సుభాష్ రెడ్డి కార్పొరేటర్ రజిత



మేడిపల్లి, నవంబర్ 6 (ప్రజాపాలన ప్రతినిధి) :ఉప్పల్ ప్రధాన రహదారి మహంకాళి దేవాలయం సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన షామా హొటల్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి, స్థానిక కార్పొరేటర్ మందుముళ్ళ రజిత పరమేశ్వర్ రెడ్డి పాల్గొని హొటల్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిర్యానీ ప్రియులకు రుచికరమైన, నాణ్యమైన బిర్యాని అందించి వారి మన్ననలను పొందాలని సూచించారు. హొటల్ నిర్వాహకులు అశోక్ మాట్లాడుతూ నూతనంగా ప్రారంభించిన మా హొటల్లో బిర్యానీ ప్రియులకు రుచికరమైన, నాణ్యమైన బిర్యానీని అందించడంతోపాటు ఇరానీ టీ, చైనీస్, కబాబ్, న్యూడిల్స్ కూడా ప్రజలకు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో బోడుప్పల్ కార్పొరేటర్ సీసా వెంకటేష్ గౌడ్, బీజేపీ నాయకులు గౌరిగే కృష్ణ, మహంకాళి లక్ష్మణ్, టీఆర్ఎస్ సీనియర్ నాయకులు జనుంపల్లి వెంకటేశ్వర రెడ్డి, గడ్డం రవి కుమార్, గరిక సుధాకర్, చింతల నరసింహారెడ్డి, ఉప్పల్ డివిజన్ టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు వేముల సంతోష్ రెడ్డి ,ప్రధాన కార్యదర్శి మస్క సుధాకర్, ఉపాధ్యక్షులు సత్యపాల్ రెడ్డి, హొటల్ నిర్వాహకులు అశోక్, సతీష్, సాగర్, నిఖిల్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే నా ఎజెండా: ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య



బెల్లంపల్లి నవంబర్ 6 ప్రజా పాలన ప్రతినిధి: బెల్లంపల్లి నియోజకవర్గం లోని ప్రజా సమస్యల పరిష్కారమే నా ముఖ్య ఎజెండా అని బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య అన్నారు.శనివారం నాడు నియోజకవర్గంలోని భీమిని మండలం రాజారాం గ్రామంలో పర్యటించి గ్రామంలోని సమస్యలను ఆ గ్రామ ప్రజలను అడిగి తెలుసుకున్నారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారంలో నా వంతు కృషి చేస్తానని మీరు కూడా పనుల పరిష్కారంలో తమ వంతు సహాయ సహకారాలు అందించాలని ఆయన అన్నారు. పలు సమస్యల సాధన కోసం తక్షణమే పనులు చేయించాలని సంబంధిత అధికారులను చరవాణిలో ఆయన ఆదేశించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, తెరాస నాయకులు భీమా గౌడ్, దుర్గం గోపాల్, యువత, మహిళా నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 14 నుండి గ్రంథారయ వారోత్సవాలు

**జిల్లా కేంద్ర గ్రంథాలయ చైర్మన్ మురళీ కృష్ణ గౌడ్**



వికారాబాద్ బ్యూరో 06 నవంబర్ ప్రజా పాలన : నవంబర్ 14 నుండి గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహించనున్నామని జిల్లా కేంద్ర గ్రంథాలయ చైర్మన్ మురళీ కృష్ణ గౌడ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రంథాలయ వారోత్సవాలలో పాల్గొనాలని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రా రెడ్డిని, జిల్లా జడ్పీ చైర్పర్సన్ సునీత మహేందర్ రెడ్డిని ఆహ్వానించామని ఆయన అన్నారు. 54 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో పాల్గొనాలని కోరుతూ ఆహ్వాన పత్రాన్ని అందజేశామని వివరించారు. గ్రంథాలయ వారోత్సవాలు ఈనెల 14వ తేదీ నుండి 20వ తేదీ వరకు కొనసాగుతాయని స్పష్టం చేశారు. గ్రంథాలయ వారోత్సవాల ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమలలో జిల్లా ఎమ్మెల్యేలు , అధికారులు పాల్గోంటున్నారు అని తెలియజేశారు. మంత్రిని కలిసిన వారిలో గ్రంథాలయ సంస్థ వికారాబాద్ సెక్రటరీ సురేష్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

## మౌలిక సదుపాయాల కల్పనే ధ్యేయంగా సాగుతున్న నమస్తే పీర్జాదిగూడ పాదయాత్ర



మేడిపల్లి, నవంబర్ 6 (ప్రజాపాలన ప్రతినిధి) :నమస్తే పీర్జాదిగూడ కార్యక్రమంలో భాగంగా శనివారం నాడు ఉదయం మేయర్ జక్క వెంకట్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ పి.రామకృష్ణా రావు, డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్, స్థానిక కార్పొరేటర్ బైటింటి శారద ఈశ్వర్ రెడ్డితో కలిసి 3వ డివిజన్ సత్యనారాయణ పురం, సాయి ప్రియా, శ్రీనివాస హిల్స్, సాయి ఐశ్వర్య, బాలాజీ ఎంక్లేవ్, గోకుల్ నగర్, సాయి కృష్ణా కాలనీలలో పర్యటించారు.సత్యనారాయణ పురం కాలనీ నుండి పాదయాత్ర ప్రారంభించారు. కాలనీ వాసులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా సత్యనారాయణ పురం కాలనీ వాసులు కాలనీలో ఎక్కువ ప్లాట్లు ఖాళీగా ఉన్నవాని ఇండ్లు కూడా అక్కడక్కడా ఉన్నందున్న మాకు వీధి దీపాలు ఏర్పాటు చేయాలని కోరారు, తక్షణమే వీధి దీపాలు లేని నూతన స్తంభాలకు స్ట్రీట్ లైట్స్ బిగించాలని ఆదేశించారు. ఈ డివిజన్లో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తూ మౌళిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు మేయర్ తెలిపారు.ఈ పర్యటనలో 25వ డివిజన్ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి, టీఆర్ఎస్ నాయకులు ఈశ్వర్ రెడ్డి, గోపాల్ రెడ్డి మున్సిపల్ డి ఈ శ్రీనివాస్, ఎఈ వినీల్ , వివిధ డిపార్టుమెంట్ల అధికారులు, సిబ్బంది, డివిజన్ నాయకులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## సారంగాపూర్ మండల్ ఎంపీఎం రజితను వెంటనే తోలగించండి: వివోల ఆవేదన



సారంగాపూర్, నవంబర్ 06 (ప్రజాపాలన ప్రతినిధి): సారంగాపూర్ మాండల్ ఏపీఎం రజితను మండల్ నుండి తక్షణమే తోలగించాలని వివోఏలు మండల పరిషత్ అధ్యక్షరాలు కోల జమున కు వినతిపత్రం సమర్పించారు. గ్రామాల్లో వివోఏలను అవమానపరుస్తు ఇష్టం వచ్చినట్లు బూతులు తిడుతు ఆర్థిక లావదేవీలలై విరుచుకుపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే మండల్ నుండి తోలగించాలని లేని పక్షంలో మేము ఉద్యోగాలు చేయమని ఎంపీపీకి వివోఏలు మోర పెట్టుకున్నారు. డిఆర్డీవో పీడీ సెర్ప్ అధికారి సమస్యను దృష్టిలో పెట్టుకొని వెంటనే తోలగించాలని వివోఏలు వేడుకుంటున్నారు.



## భారతి మాదిగకు ఘనంగా నివాళులు

**ఎంఆర్పిఎస్ జిల్లా కో ఆర్డినేటర్ ఆనంద్ మాదిగ**

వికారాబాద్ బ్యూరో 06 నవంబర్ ప్రజాపాలన : భారతి మాదిగ ఎస్సీ వర్గీకరణ కొరకు చేసిన ఉద్యమ పోరాటాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలని ఎంఆర్పిఎస్ జిల్లా కో ఆర్డినేటర్ ఆనంద్ మాదిగ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని అతిథి గృహంలో ఆమె చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 30 సంవత్సరాల క్రితం ఎమ్మార్పీఎస్ హైదరాబాద్ జిల్లా మహిళా విభాగం నాయకురాలు భారతి మాదిగా పోలీసుల తోపులాటలో మృతి చెందిందని పేర్కొన్నారు. సీఎం కేసీఆర్ అధ్యక్షతన అఖిలపక్షాన్ని పిలిచి ఢిల్లీ తీసుకువెళ్లాలని ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ల ముట్టడి కార్యక్రమాన్ని నిర్వహించామని వివరించారు. కలెక్టరేట్ల ముట్టడి కార్యక్రమంలో భాగంగా పోలీసుల తోపులాటలో భారతి మాదిగ మృతి చెందిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎమ్మార్పీఎస్ ఉద్యమంలో అసువులుబాసిన అమరవీరుల ఆశయాలకై ఎమ్మార్పీఎస్ అహర్నిశలు చేస్తోందని స్పష్టం చేశారు. ఎస్సీలను ఏ బి సి డి లు వర్గాలుగా విభజించాలని డిమాండ్ చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఈ సమస్యలు పరిష్కరించేంత వరకు మహా ఉద్యమాన్ని చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎం ఆర్ పి ఎస్ పట్టణ ఇంచార్జ్ గుమ్మడి మల్లేశం, మండల ఇంచార్జ్ రాధయ్య, రవికుమార్ మహిళా విభాగం జిల్లా నాయకురాలు అన్నపూర్ణ రాములమ్మ పుష్ప అనంతయ్య ప్రవీణ్ అంజయ్య ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ఎన్నికల అబ్జర్వర్ ఆకస్మిక తనిఖీ




రాయికల్, నవంబర్ 06( ప్రజాపాలన ప్రతినిధి ): నవంబర్ 1వ తేదీ నుండి 30వ తేది వరకు ఓటరు జాబితా సవరణలో భాగంగా ఈరోజు రాయికల్ మండలంలో రాష్ట్ర ఎన్నికల అబ్జర్వర్ వీరబ్రహ్మం రాయికల్ మండలంలో వీరపూర్ ఆలుర్, అల్లీపూర్ , రాయికల్ గ్రామాలలో పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేశారు. వారు మాట్లాడుతూ ఓటర్ జాబితా నుండి చనిపోయిన వారిని తొలగించాలని , అదేవిధంగా 18సంవత్స రాలు నిండిన వారిని ఓటర్ జాబితాలో చేర్చాలని ఆదేశాలు జారీ చేశారు. వారి వెంట రాయికల్ తహశీల్దార్ మహేశ్వర్, జిల్లా వ్యవసాయ అధికారి రామానుజం , ఇతర అధికారులు పాల్గొన్నారు.

## పుట్టినరోజు సందర్భంగా ఆర్కె పౌండేషన్ అనాధ ఆశ్రమంలో అల్పాహారం



మధిర నవంబర్ 6 ప్రజా పాలన ప్రతినిధి : మధిర మున్సిపాలిటీ పరిధిలోఆర్కె ఫౌండేషన్ అనాధ ఆశ్రమంలో. మన తెలంగాణ టౌను రిపోర్టర్ జగదీష్ సతీమణి అనిత ఈ సందర్భంగా మాట్లాడుతూ పేదలకు నా పుట్టినరోజు సందర్భంగా పేదలకు అనాధలకు అల్పాహారం అందజేయడం జరిగింది అన్నం పరబ్రహ్మ స్వరూపం అని అదే విధంగా అన్నదానం చేయడం వల్ల నాకు తృప్తి ఉండదని తెలిపారుగా. కార్యక్రమంలో మదిర రెస్క్యూ టీం వారిని అభినందించారు ఈ కార్యక్రమంలోదోర్నాల రామకృష్ణ నిస్సి జ్యోతి ఆర్ కె. రాము రామారావు వంశి పాల్గొన్నారు.

# ప్రజాపాలన


సంపాదకీయం

ఆదివారం 07, నవంబరు 2021


## ఒక విజయం... నూటొక్క సంకేతాలు

ఒకవేళ హుజూరాబాద్‌లో టీఆర్ఎస్ గెలిస్తే, ఐదేళ్లపాటు మందిని నమ్ముకునేకంటే ఐదురోజులు మందును నమ్ముకుంటే గెలుస్తామన్న ఒక అప్రజాస్వామిక సందేశం, డబ్బుంటే చాలు ఎన్ని తప్పులు చేసినా గెలవవచ్చనే ఒక తప్పుడు సంకేతం ప్రజల్లోకి వెళ్లి ఉండేది. అయితే ఒక గురుతర బాధ్యతను నెత్తిమీద వేసుకున్న హుజూరాబాద్ ప్రజలు తిరుగులేని ప్రజాస్వామిక తీర్పునిచ్చారు. భవిష్యత్‌లో తెలంగాణలో ఎక్కడైనా ఎవరైనా ఇలాంటి ప్రయత్నం చేస్తే వారి ఆటలు సాగవన్న సంకేతాలనిస్తూనే, అధికార పార్టీ మీద ప్రజావ్యతిరేకత ఎంత ఉందో చాటిచెప్పారు. తమకూ ఆత్మగౌరవం ఉందని, తాయిలాలకు తాము మ్ముడుపోమని చాలా స్పష్టంగా ఓటు గుద్ది మరీ చెప్పారు. శమంతా ఎన్నోసార్లు, ఎన్నోచోట్ల ఎన్నికలు, ఉపఎన్నికలు జరిగాయి, జరుగుతుంటాయి కూడా. కానీ తెలంగాణలో జరిగిన హుజూరాబాద్ ఉపఎన్నిక నేపథ్యం వేరు. అధికార పార్టీ టీఆర్ఎస్ ఈ ఎన్నికలను ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది. అలా తీసుకున్నా ఫరవాలేదు కానీ ప్రజాస్వామ్య పద్ధతుల్లో ప్రచారం చేస్తే ఒకింత గౌరవంగా ఉండేది. అయితే అలా జరగలేదు. విలువల్ని విస్మరించి డబ్బులతో దేనినైనా కొనగలమనే చెడ్డ అభిప్రాయంతో, మందిని, మందును, మార్బలాన్ని దించి ప్రజల్ని ప్రలోభపెట్టాలని చూసింది. దాదాపు ఒక ఐదు నెలలపాటు ప్రజాసమస్యల్ని పక్కన పెట్టి మంత్రులను ఎమ్మెల్యేలను వందలమంది కార్యకర్తలను అక్కడే మకాం పెట్టించి మరీ ప్రచారం చేసింది. అడిగినవాళ్ళకు అడగనివాళ్ళకు వరాలు ఇచ్చింది. కొత్త కొత్త పథకాలను తెచ్చి హుజూరాబాద్‌ను ప్రయోగశాలను చేసింది. రాష్ట్రంలో ఎక్కడలేని విధంగా వందల కోట్ల నిధులను మంజూరు చేసింది. ప్రత్యర్థి అభ్యర్థి ఈటెల రాజేందర్‌ను ఒంటరిని చేసి నయానా భయానా క్యాడర్ మొత్తాన్ని తన వైపుకు తిప్పుకుంది. ఉద్యమ పార్టీగా చెప్పుకుని ప్రజల భావోద్వేగాలతో ఉద్యమం చేసి అధికారంలోకి వచ్చిన టీఆర్ఎస్ పార్టీ, అప్పటికప్పుడు ఓట్ల సమీకరణాల కోసం జనాకర్షణ పథకాలు ప్రవేశపెట్టడం తప్ప మొదటినుంచి ప్రజలు ఏ ఆశయం కోసం పోరాటం చేసారో వాటికి అనుగుణంగా పాలన సాగించలేదు. ప్రజలకిచ్చిన హామీల పట్ల ఎప్పుడూ శ్రద్ధ పెట్టలేదు. ఇంటాబయట ప్రతిపక్షాన్ని, స్వపక్షంలో ఎదురుతిరిగి అడిగేవాళ్లను లేకుండా చూడడంలోనే ఎక్కువ శ్రద్ధ పెట్టింది. ప్రతిపక్షపు ఎమ్మెల్యేలను కొని పార్టీలో చేర్చుకుని ప్రశ్నించేవారు లేకుండా చేసుకుంది. సొంతపార్టీలో సీనియర్లను, ఉద్యమకారులను ఒక్కొక్కరిని పథకం ప్రకారం పక్కన పెట్టి అనుయాయులకు, ఉద్యమద్రోహులకు పెద్దపీట వేసింది. ప్రశ్నించినా, ప్రజల పక్షాన మాట్లాడినా పార్టీ ద్రోహులుగా ముద్రవేసి ఒంటరిని చేసి వేధింపులకు గురిచేసింది. ఆ నేపథ్యంలోనే ఈ హుజూరాబాద్ ఉపఎన్నిక వచ్చింది. ఈటెల రాజేందర్ టీఆర్ఎస్ సీనియర్ కార్యకర్త. ప్రజలను సమీకరించి ఉద్యమాలు చేసినవాడు. ఉద్యమ సమయంలో కేసులకు భయపడకుండా ప్రలోభాలకు తలొగ్గకుండా పార్టీకి అండగా నిలబడినవాడు. ఒక దశలో కేసీఆరే స్వయంగా రాజేందర్ తన కుడిభుజమని, తమ్ముడని చెప్పుకున్నారు. అధినాయకత్వానికి అణకువగా అణిగిమణిగి లేడన్న ఒకే ఒక కారణంతో రాజేందర్‌ను పదవిలోంచి తొలగించారు. తర్వాత జరిగిన నాటకీయ పరిణామాలతో ఈ ఎలక్షన్లు వచ్చాయి. వచ్చాయనేకంటే అధికార పార్టీ రాజేందర్‌ను దూరం పెట్టడానికి తెచ్చిందంటేనే బాగుంటుంది. బహుశా టీఆర్ఎస్ పార్టీ పుట్టినప్పటి నుంచి ఇంత సీరియస్‌గా ఏ ఎన్నికలను తీసుకుని ఉండదు. అందుకు బలమైన కారణం ఉంది. హుజూరాబాద్ ఎన్నికల్లో ఈటెలను ఓడించి ఇటు సొంతపార్టీలో ఎంతవారయినా సరే ఎదురుతిరిగితే ఇంతే అని సంకేతాలివ్వడానికి, అటు ప్రతిపక్షాలకు రాబోయే ఎన్నికల్లో తమకు తిరుగులేదని చెప్పడానికి అధికార పార్టీ సర్వ హంగులతో బరిలోకి దిగింది. ప్రజల్లో విశ్వాసం కోల్పోయామని తెలిసినా, ప్రజలు బానిసలు, డబ్బులిస్తే, మందు పంచితే ఓట్లు వేస్తారని ఒక బలమైన నమ్మకంతో హంగామా చేసింది. అదే కోవలో వ్యూహాలను కూడా సిద్ధం చేసుకుంది. దళితుల ఓట్లు ఎక్కువగా ఉండడంతో కొత్తగా దళితబంధును అమలులోకి తెచ్చింది. స్వయంగా ముఖ్యమంత్రే మీటింగ్ పెట్టి దళితబంధు డబ్బులు అందించారు. ఎలక్షన్ కోడ్‌తో పథకం ఆగిపోతే ప్రతిపక్షాలు కారణమని నిందలు కూడా వేశారు. ఓట్ల కొనుగోలుకు ముందస్తుగానే డబ్బు, మందు పల్లెల్లో డంప్ చేశారు. పోలీసు బలగాలను, అధికారులను ప్రచారానికి ఉపయోగించుకున్నారు. పద్ధతిగా ఓటుకు వెలకట్టి ఆరు నుంచి పదివేల వరకు నోట్లను, మందుసీసాలను కవర్లలో పెట్టి రేషన్ సరుకుల మాదిరిగా ఇంటింటికీ పంచారు. పార్టీలో ప్రజల్లో పేరున్న ఆర్థికమంత్రి హరీశ్‌రావుకు పంపిణీ, గెలుపు భాద్యతలను అప్పగించారు. అంతా అనుకున్నట్టు పద్ధతి ప్రకారమే జరిగింది. కాని ఫలితం మాత్రం తారుమారయింది. అధికార టీఆర్ఎస్ పార్టీ ఆశల మీద నీళ్లు చల్లుతూ హుజూరాబాద్ ప్రజలు చైతన్యంతో ఓటు వేశారు. అర్థబలం, అంగబలం, అధికారబలాన్ని కాదని, ప్రజలు నిజాయితీ వైపు నిలబడి ప్రజాస్వామ్యానికి ఊపిరి పోశారు. ఒకవేళ హుజూరాబాద్‌లో టీఆర్ఎస్ గెలిస్తే, ఐదేళ్ల పాటు మందిని నమ్ముకునే కంటే ఐదు రోజులు మందును నమ్ముకుంటే గెలుస్తామన్న ఒక అప్రజాస్వామిక సందేశం, డబ్బుంటే చాలు ఎన్ని తప్పులు చేసినా గెలవవచ్చనే ఒక తప్పుడు సంకేతం ప్రజల్లోకి వెళ్లి ఉండేది. అయితే ఒక గురుతర బాధ్యతను నెత్తిమీద వేసుకున్న హుజూరాబాద్ ఓటర్లు తిరుగులేని ప్రజాస్వామిక తీర్పునిచ్చారు. భవిష్యత్‌లో తెలంగాణలో ఎక్కడైనా ఎవరైనా ఇలాంటి ప్రయత్నం చేస్తే వారి ఆటలు సాగవన్న సంకేతాలనిస్తూనే, అధికార పార్టీ మీద ప్రజా వ్యతిరేకత ఎంత ఉందో చాటిచెప్పారు. అంతే స్ఫూర్తితో తమకూ ఆత్మగౌరవం ఉందని వారిచ్చే తాయిలాలకు తాము అమ్ముడుపోమని కేసీఆర్‌కు చాలా స్పష్టంగా ఓటు గుద్ది మరీ చెప్పారు. నిజానికి అరుదుగా తప్ప బయటకురాని కేసీఆర్ బయటకు వచ్చి హుజూరాబాద్ ఎలక్షన్ల గురించి మాట్లాడినప్పుడే, ప్రజల్లో కొంత మంచిపేరున్న హరీశ్‌రావు పరువును ప్రతిష్ఠను పణంగా పెట్టి హుజూరాబాద్ గల్లీలు తిరిగినప్పుడే ఈటెల గెలుపు ఖాయమైపోయింది. టీఆర్ఎస్ ప్రభుత్వం సంక్షేమ పథకాల గురించి ముమ్మరంగా ప్రచారం చేసింది. అప్పటికప్పుడు అడిగిన వారికి లేదనకుండా నిధులు మంజూరు చేసింది. రోడ్లు వేసింది. అనుయాయులకు, ఎదురు మాట్లాడినవారికి పదవులనిచ్చింది. కులానికొక్క నాయకుణ్ణి తెచ్చి కుల పెద్దలకు చెప్పించింది. చేయాల్సిన సమీకరణాలన్నీ చేసి ఒక దశలో వ్యక్తుల వ్యక్తిగత సమస్యల్ని, బలహీనతల్ని కూడా ముందుకు తెచ్చి బెదిరించి బుజ్జగించి తమవైపు తిప్పుకోవాలని చూసింది. రాత్రి పగలు యంత్రాంగమంత పని చేసి, చివరి దశలో రెండువందల కోట్లను పద్ధతి ప్రకారం ఇంటింటికి పంచింది. అధికార పార్టీ తమ పనితీరును కాకుండా తాత్కాలిక తాయిలాలు, డబ్బునే ఎక్కువగా నమ్ముకుంది. కాని ఇక్కడి ప్రజలు ఇచ్చిన తీర్పు ప్రజాస్వామ్యాన్ని బతికించింది. ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసే వారికి, ప్రజలను ఓటు బ్యాంకుగా చూసేవారికి, ఓటుకు వెలకట్టే వారికి ఒక చెంపపెట్టులా మారింది. ఈ ఫలితం ఒక్క ఈటెల గెలుపే కాదు... ఇంకెన్నో సంకేతాలను పంపింది. ముఖ్యంగా ఈ ఎన్నికలలో బాగా నష్టపోయింది హరీశ్‌రావు. కేసీఆర్‌కు ఎవరిని ఎక్కడ వాడుకోవాలో బాగా తెలుసు. విజయం వస్తే తన ఖాతాలో వేసుకోవడం, అపజయం వస్తే ఇతరులను బలి చేయడం ఆయనకు వెన్నతో పెట్టిన విద్య. ఉద్యమకాలంలో కూడా ఆయన చేసింది అదే. ఈ ఓటమితో అటు పార్టీలో, ఇటు ప్రజల్లో హరీశ్‌రావు ప్రతిష్ఠ పోయింది. ఇది ఒకరకంగా కేసీఆర్‌కు లాభమే. ఇంతకుముందు అసంతృప్తితోనో అలకతోనో అసమ్మతి కార్యకలాపాలు సాగించే హరీశ్‌రావు ఇకముందు అలాంటి కార్యకలాపాలు సాగించకపోవచ్చు. ప్రజల సానుభూతి ఇదివరకటి మాదిరిగా లభించదు. అదే స్థాయిలో కేసీఆర్ వ్యూహం కూడా బెడిసికొట్టింది కాబట్టి రేపు ఇంకొన్ని అసమ్మతి గొంతులు వినిపించవచ్చు. టీఆర్ఎస్ పదేళ్ల పాలనలో ప్రజలు బాగా విసిగిపోయారనడానికి ఈ ఫలితాలు ఒక సంకేతం. కేసీఆర్ అవసరమైనప్పుడు తెలంగాణవాదాన్ని వాడుకుని అవసరం లేనప్పుడు పక్కన పెట్టడం, ఏ ఆకాంక్షలతో తెలంగాణ రాష్ట్రాన్ని తెచ్చుకున్నామో ఆ ఆకాంక్షలను నెరవేర్చకపోవడం పట్ల ప్రజలు అసంతృప్తితో ఉన్నారని, ఆయన మాటలను వారు విశ్వసించడం లేదని కూడా ఈ ఫలితాలు స్పష్టం చేస్తున్నాయి.

# గతం, మతం గుప్పిట్లో ముంబై




ముంబైలో నేరస్థులు, రాజకీయ వేత్తలు, ప్రభుత్వాధికారుల మధ్య పాతుకుపోయిన సంబంధాలను 1993 ముంబై పేలుళ్లపై వొహ్రా కమిషన్ విచారణ నివేదిక స్పష్టంగా ఎత్తి చూపింది. ఎన్నో ప్రభుత్వాలు వచ్చాయి, వెళ్లిపోయాయి. ఆ నివేదిక సిఫారసులపై ఏ ప్రభుత్వమూ ఎలాంటి చర్యలు చేపట్టలేదు. చర్యల విషయం అలా ఉంచి ఆ నివేదికను ప్రజల ముందు ఉంచే విషయమై కూడా ఏ ప్రభుత్వమూ శ్రద్ధ చూపలేదు. నేరాలు, పోలీస్ కార్యకలాపాలు, రాజకీయాల మధ్య రేఖలు అస్పష్టమైపోయిన వ్యవహారమే ప్రస్తుత వాంఖడే– ఆర్యన్–మాలిక్‌ల కథ కూడా. మహారాష్ట్రలో ఒక గొప్ప జానపద నృత్య నాటక సంప్రదాయం – 'తమాషా'. పాత్రలు పరస్పరం ఆట పట్టించుకునే వినోద కార్యక్రమమది. గత కొద్ది నెలలుగా మహారాష్ట్రలో ఒక రాజకీయ 'తమాషా' ప్రదర్శితమవుతోంది. అదొక ప్రహసనం, అంతకు మించి అదొక నీతి బాహ్య ప్రదర్శన. మాదక ద్రవ్యాల నుంచి సంఘ వ్యతిరేక శక్తులతో సంబంధాల దాకా, బలవంతపు వసూళ్ల నుంచి బినామా లావాదేవీల దాకా పరస్పర ఆరోపణలు పదునెక్కుతున్నాయి. మహారాష్ట్రలో నేరాలు, నేరగ్రస్త రాజకీయాలు బహిరంగంగా వర్ధిల్లుతున్న కాలమిది. డ్రగ్స్ ఆరోపణపై బాలీవుడ్ బాద్‌షా కుమారుడిని అరెస్ట్ చేసిన నార్కోటిక్స్ కంట్రోల్ బోర్డ్ (ఎన్‌సిబి) అధికారి ఒకరు ఇప్పుడు తానే దగా, బలవంతపు వసూళ్ళ ఆరోపణలపై విచారణ నెదుర్కొంటున్నాడు! ఈ ఏడాది మే నుంచి ముంబై మాజీ పోలీస్ కమిషనర్ ఆచూకీ తెలియడం లేదని ముంబై క్రైమ్ బ్రాంచ్ ప్రకటించింది. ఆ అధికారి అరెస్ట్‌కు ఒక నాన్ బెయిలబుల్ వారంట్ జారీ చేసినట్టు కూడా ఆ పోలీసు విభాగం తెలిపింది. కనపడకుండా పోయిన ఆ మాజీ పోలీస్ కమిషనర్‌చే తీవ్ర నేరారోపణలకు గురైన రాష్ట్ర మాజీ హోంమంత్రిని ఎట్టకేలకు పోలీసులు అరెస్ట్ చేశారు. 1000 కోట్ల రూపాయలకు పైగా విలువ ఉన్న ఉప ముఖ్యమంత్రి బినామీ ఆస్తులను జప్తు చేశారు. పెచ్చరిల్లుతోన్న కక్ష పూరిత రాజకీయాలు ఒక మాజీ ముఖ్య మంత్రి, ఆయన భార్యను సైతం వెంటాడుతున్నాయి. బురద జల్లి అవమానించడం ఒక నిత్య కృత్యమైపోయింది. వర్తమాన మహారాష్ట్రలో నేరాలు, పోలీసింగ్, రాజకీయాల మధ్య రేఖలు పూర్తిగా అస్పష్టమైపోయాయి. ఇండియన్ రెవెన్యూ సర్వీస్ (ఐఆర్ఎస్) అధికారి సమీర్ వాంఖడే విషయాన్నే తీసుకోండి. ముంబై సంపన్నులు, మహాశక్తిమంతులను ధైర్యంగా ఎదుర్కొన్న అధికారిగా ఆయన సుప్రసిద్ధుడు అయ్యారు. గత ఏడాది ఎన్‌సీబీ అధికారిగా బాధ్యతలు చేపట్టిన వాంఖడే సుశాంత్ రాజ్‌పుట్ ఆత్మహత్య కేసు దర్యాప్తును స్వయంగా పర్యవేక్షించారు. దర్యాప్తులో భాగంగా సుశాంత్ సన్నిహితురాలు రియా చక్రవర్తిని అరెస్ట్ చేయడం, ఇంకా పలువురు బాలీవుడ్ సెలబ్రిటీలను సైతం విచారించడం జరిగిన తరువాత వాంఖడే తరచు మీడియా పతాక శీర్షికలలో ఉంటున్నారు. బలవంతపు వసూళ్ల కూట వ్యవహారంలో భాగంగానే సినీ తారలను వాంఖడే వేధింపులకు గురి చేస్తున్నారని ఆయన వ్యతిరేకులు విమర్శిస్తున్నారు. అయితే వివిఐపి హోదా కంటే చట్టబద్ధ పాలనకు, సమన్యాయానికి ప్రాధాన్యమిస్తున్న నిజాయితీపరుడైన అధికారి వాంఖడే అని ఆయన మద్దతుదారులు ప్రస్తుతిస్తున్నారు. తాజా వివాదం ఒకటి వాంఖడేపై ప్రజాభిప్రాయాన్ని మరింతగా విభజించింది. ఎన్‌సీబీ అధికారిపై నవాబ్ మాలిక్ (ముఖ్యమంత్రి ఉద్ధావ్ ఠాక్రే నాయకత్వంలోని సంకీర్ణ ప్రభుత్వంలో మంత్రి, నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు) చేస్తున్న ఆరోపణలే ఈ వివాదానికి ప్రధాన కారణాలుగా ఉన్నాయి. వాంఖడే వంచనకు, బలవంతపు వసూళ్లకు పాల్పడుతున్నారని మాలిక్ ఆరోపించారు. ఆ ఆరోపణలకు రుజువులుగా కొన్ని డాక్యుమెంట్లను కూడా ఆయన బహిర్గతం చేశారు. అయితే ఈ ఆరోపణలను అవినీతి వ్యతిరేక పోరాటంగా కాకుండా, తన అల్లుడిని అరెస్ట్ చేసిన అధికారిపై వ్యక్తిగత పోరుగానే పలువురు భావిస్తున్నారు. న్యాయస్థానంలో తేల్చుకోవల్సిన వ్యవహారాన్ని మీడియా సర్కస్‌గా మార్చివేశారనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఒక నకిలీ కుల ధ్రువీకరణ పత్రం ద్వారా తాను ఐఆర్ఎస్‌లో ప్రవేశించానన్న నిర్దిష్ట ఆరోపణకు సూటి సమాధానాన్ని దాటవేస్తూ ఒక దళిత అధికారిని వేధింపులకు గురిచేస్తున్నారని ఎస్సీ/ ఎస్టీ కమిషన్‌కు వాంఖడే ఫిర్యాదు చేశారు. 'ముస్లిం' మంత్రి ఒకరు 'దళిత' దర్యాప్తు అధికారిపై అవినీతి ఆరోపణలు చేయడం తీవ్ర సంచలనం సృష్టించింది. ఆ ఇరువురి మధ్య పోరాటం సాగుతోన్న తీరు తెన్నులు తీవ్ర కుల–మతతత్వ అల్లర్ల ప్రజ్వరిల్లేందుకు దారితీసేవిగా ఉన్నాయి. నవాబ్ మాలిక్, సమీర్ వాంఖడేల మధ్య మాటల యుద్ధంలో అసలు ప్రశ్నలకు సమాధానాలు లభించడం లేదు. అసలు ఆ ప్రశ్నలను ఎవరూ పట్టించుకోవడం లేదు. అంతర్జాతీయ, అంతర్ రాష్ట్ర మాదక ద్రవ్యాల అక్రమ రవాణాను అరికట్టాల్సిన ఎన్‌సీబీ ఒక విహార నౌకలో కొన్ని గ్రాముల గంజాయిని పట్టుకోవడానికి అంతగా ప్రయత్నించడమేమిటి? దర్యాప్తును కచ్చితంగా, నిష్కర్షగా జరపవలసివుండగా సందేహాస్పద సాక్షులను బహిరంగంగా విచారించడమేమిటి? టీవీ కెమేరాల ఎదుట నిర్వహించే విచారణ నిష్పాక్షికమవుతుందా? వాంఖడే కేవలం ఒక ఐఆర్ఎస్ అధికారి. అయినా ఆయన ఆడంబర జీవనశైలికి అవసరమైన ఆర్థిక వనరులు ఎలా సమకూరుతున్నాయి? ఒక అధికారి అవినీతికి పాల్పడినట్టు రుజువులు చూపుతున్న మంత్రి న్యాయస్థానానికి వెళ్లకుండా సమాంతర విచారణ ఎందుకు నిర్వహిస్తున్నారు? పారిశ్రామికవేత్త అదానీ కంపెనీ యాజమాన్యంలో ఉన్న ముంద్రా నౌకాశ్రయంలో పట్టుకున్న 3000 కిలోల హెరాయిన్ కథను గప్‌చుప్‌గా ఎందుకు, ఎలా కంచికి పంపించారు? కేవలం చాలా కొద్ది గ్రాముల గంజాయితో పట్టుబడ్డ యువకుడు ఆర్యన్ ఖాన్ (ప్రముఖ నటుడు షారుఖ్ ఖాన్ కుమారుడు) ఒక కథను దేశవ్యాప్తంగా ఎందుకు సంచలనాత్మకం చేశారు? చట్టప్రకారం వ్యవహరించనప్పుడు సత్యం, కల్పనలను విడదీయలేము సుమా! అజ్ఞాతంలోకి వెళ్ళిన పోలీసధికారి పరంబీర్ సింగ్‌ది కూడా ఇదే విధమైన కథ. సింగ్ ఒక ఐపీఎస్ అధికారి. వాంఖడే వలే ఆయన కూడా ముంబై మహానగర జీవన కాంతుల్లో వెలిగిపోయేందుకు ఆరాటపడుతున్న వ్యక్తిగా కనిపిస్తారు. ముంబై పోలీస్ కమిషనర్ దేశ పోలీస్ వ్యవస్థలో ఒక ప్రతిష్ఠాత్మక పదవి. అత్యుత్తమ, ప్రతిభా సంపన్న ఐపీఎస్ అధికారికి మాత్రమే ఆ పదవి దక్కుతుంది. యాంటిల్లా కార్ బాంబు కేసు సంభవించేంతవరకు ఆయన మహారాష్ట్ర ప్రభుత్వానికి అత్యంత ఇష్టుడు. ప్రపంచ కుబేరుల్లో ఒకరైన ముఖేశ్ అంబానీ గృహానికి సమీపంలో బాంబుతో కూడిన యాంటిల్లా కారును కనుగొనిన కేసుతో ముంబై నగర నేరస్థులు, పోలీసుల మధ్య సంబంధాలు బహిర్గతమయ్యాయి. ఆ ఘటన వెలుగులోకి వచ్చిన కొద్దిరోజులకే సింగ్‌ను ముంబై పోలీస్ కమిషనర్‌గా సింగ్‌కు ఉద్వాసన పలికారు. దీంతో ఆయన తన రాజకీయ యజమానులపై తిరగబడ్డారు. రాష్ట్ర హోంమంత్రి అనీల్ దేశ్‌ముఖ్ నెలా నెలా రూ.100 కోట్లు వసూలు చేసి తనకు ఇవ్వాలని ఆదేశించారని సింగ్ వెల్లడించారు. దీంతో ముంబై నేర సామ్రాజ్యంలో రాజకీయ నాయకులు, పోలీసధికారులు ఎలా భాగస్వాములుగా ఉన్నారో ప్రజలకు మరింతగా తెలిసివచ్చింది. పరంబీర్ సింగ్ అదృశ్యమయ్యారని ఇప్పుడు పోలీసులు చెబుతున్నారు. ఇది వ్యవస్థకే అప్రతిష్ఠాకరమైన విషయం. సింగ్‌ను ప్రశ్నించేందుకు ముంబై పోలీసులే కాదు, జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) కూడా వేచి ఉంది. ఒక సీనియర్ పోలీసధికారి 'అదృశ్యమవడాన్ని' కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పోలీస్ వ్యవస్థలు ఎలా అనుమతించాయి? కనపడకుండా పోయిన పోలీసధికారికి చాలా విషయాలు మహా విపులంగా తెలిసి ఉన్నందునే ఆయన 'అదృశ్యమయ్యారని' ముంబై వీధుల్లో ప్రజలు అనుకుంటున్నారు మరి. అరెస్ట్ కాకుండా తప్పించుకునేందుకు అనీల్ దేశ్‌ముఖ్ బహు విధాల ప్రయత్నిస్తుండగా పరిస్థితి అంతా సజావుగా ఉన్నట్టు మహారాష్ట్ర ప్రభుత్వం వ్యవహరించింది. వాంఖడేపై రోజూ ఆరోపణలు గుప్పిస్తూ, వాటికి మద్దతుగా డాక్యుమెంట్లు కూడా బహిర్గతం చేసిన నవాబ్ మాలిక్ తన సీనియర్ ఎన్‌సీపీ సహచరుడి గురించి ఒక్కమాట కూడా మాట్లాడలేదు. పలువురు మంత్రులు, శాసనసభ్యులపై అవినీతి ఆరోపణలు వెల్లువెతున్నాయి. వాటిపై దర్యాప్తు కూడా జరుగుతున్నందున ఒక సంచలనాత్మకమైన రాజకీయ వాతావరణం నెలకొనివుంది. ఆరోపణలకు గురైన నేతలు కలవరపడుతున్నారు. అయితే అందరూ కాదు! భారతీయ జనతా పార్టీలో చేరిన నాయకులు మాత్రమే కంటి నిండా నిద్ర పోగలుగుతున్నారని మాజీ కాంగ్రెస్ ఎమ్మెల్యే ఒకరు ఇటీవల అంగీకరించారు. ముంబై మహానగర వ్యవహారాలకు సంబంధించి భయంకర రహస్యాలు బహిర్గతమవుతున్నాయి. నిజానికి ఇవి ఇప్పటికే అందరికీ తెలిసిన రహస్యాలే! ఒక విధంగా ముంబైని ఒకనాటి పాపాలు వెంటాడుతున్నాయి. ముంబైలో నేరస్థులు, రాజకీయ వేత్తలు, ప్రభుత్వాధికారుల మధ్య పాదుకుపోయిన సంబంధాలను 1993 ముంబై పేలుళ్లపై విచారణ జరిపిన వొహ్రా కమిషన్ నివేదిక స్పష్టంగా ఎత్తి చూపింది. ఆ పేలుళ్లలో సంఘ వ్యతిరేక శక్తుల, ముఖ్యంగా దావూద్ ఇబ్రహీం గ్యాంగ్ పాత్రను ఆ నివేదిక విపులంగా పేర్కొంది. ఆర్థికంగా బలసంపన్నులు, అధికార శక్తిమంతులు, నేరస్థులు కుమ్మక్కవడం వల్లే ముంబై దద్దరిల్లిందని వొహ్రా నివేదిక చెప్పింది. ఆ తరువాత ఎన్నో ప్రభుత్వాలు వచ్చాయి, వెళ్లిపోయాయి. అయితే ఆ నివేదిక సిఫారసులపై ఏ ప్రభుత్వమూ ఎలాంటి చర్యలు చేపట్టలేదు. చర్యల విషయం అలా ఉంచి ఆ నివేదికను ప్రజల ముందు ఉంచే విషయమై కూడా ఏ ప్రభుత్వమూ శ్రద్ధ చూపలేదు. సత్యం ఇబ్బందికరంగా ఉన్నప్పుడు ఎవరైనా దానిని ఎందుకు వెల్లడిస్తారు?

# బకాయిలు అడిగితే బాదేస్తారా ?

ప్రజలందరికీ తీపిని పంచే చెరకు రైతు దీపావళి పండుగ వేళ పోలీసుల అణిచివేత చర్యలకు గురికావడం రైతుల శ్రేయోభిలాషులమని చెప్పుకునే ప్రభుత్వానికే సిగ్గుచేటు. ఆరుగాలం కష్టించి పండించిన పంటను సొమ్ము చేసుకున్న మిల్లు యజమానులను బకాయిల కోసం నిలదీస్తే లాఠీలతో బాదేస్తారా? అక్రమ కేసులు బనాయిస్తారా? ఎంతటి దుర్మార్గమిది! విజయనగరం జిల్లా లచ్చయ్యపేట ఎన్‌సిఎస్ చక్కెర మిల్లు పరిధిలోని చెరకు రైతులు రెండేళ్లుగా యాజమాన్యం నుంచి తమకు రావాల్సిన బకాయిల కోసం బుధవారం చేపట్టిన పోరాటం పూర్తిగా న్యాయసమ్మతమైనది. వాస్తవానికి యాజమాన్యాల నుంచి రైతులకు బకాయిలు అందేలా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే. క్రషింగ్, చక్కెర దిగుబడి, చెల్లింపుల పురోగతిపై ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాల్సిన ప్రభుత్వమే రైతులపై అణిచివేత చర్యలకు పాల్పడటం దుర్మార్గం. పంట సేకరించిన ఏ మిల్లు అయినా పక్షం రోజుల్లోగా చెల్లింపులు చేయకపోతే సంబంధిత యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలన్నది నిబంధన. రెవెన్యూ రికవరీ చట్టం ద్వారా ఆస్తులను వేలం వేసైనా సరే అన్నదాతలకు చెల్లింపులు జరిగేలా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే. కానీ ఆచరణలో జరుగుతున్నదేమిటి? యాజమాన్యాల కొమ్ముగాయడం. బకాయిల కోసం నిలదీసే గొంతులను నులిమేయడం. అక్రమ కేసులు బనాయించడం, మహిళలని కూడా చూడకుండా అవమానకర రీతిలో వ్యవహరించడం. అన్నదాతలకు మద్దతుగా వెళ్లిన కార్మిక, కర్షక సంఘాల నాయకులను కారాగారాల్లో బంధించడం. రైతుల శ్రేయస్సు చూడవలసిన పాలకులు చేయాల్సిన పనులా ఇవి? ఈ అణిచివేత చర్యలను సహించలేకే రైతులు ప్రతిఘటించాల్సి వచ్చింది. అదేదో ప్రభుత్వం మీద పథకం ప్రకారం సాగించిన తిరుగుబాటు కాదు. ఏడాదంతా కష్టపడి పండించిన పంట డబ్బు రెండు మూడేళ్లయినా రాకపోతే రైతు ఎలా బతకాలి? ఒక ఎకరాకు సుమారు రూ.50 వేలు ఖర్చు చేసి పండించిన పంటకు రెండేళ్లయినా సొమ్ము చేతికందకపోతే ఆ పంట కోసం చేసిన అప్పు తీర్చేదెలా? బతుకెళ్లదీసేదెలా? చెరుకు రైతుల న్యాయబద్ధమైన ఈ ఆక్రోశానికి బదులివ్వాల్సిన బాధ్యత ప్రభుత్వానిది కాదా? రాష్ట్రంలో వివిధ చక్కెర మిల్లుల పరిధిలో 10 వేల మంది పైగా చెరకు రైతులకు రూ.90 కోట్ల బకాయిలు అందాల్సి వుంది. చిత్తూరు జిల్లా నింద్ర లోని నేటం షుగర్స్ పరిధిలో 2850 మంది రైతులకు రూ.36 కోట్లు, ఇదే జిల్లా బి.ఎన్ కండ్రిగ లోని సూదలగుంట చక్కెర కర్మాగారం పరిధిలో 3000 మంది రైతులకు రూ.30 కోట్లు, నెల్లూరు జిల్లా పొదలకూరు లోని సూదలగుంట చక్కెర కర్మాగారం – 2 పరిధిలో 700 మంది రైతులకు రూ.8 కోట్లు, విజయనగరం జిల్లా లచ్చయ్యపేట లోని ఎన్‌సిఎస్ మిల్లు పరిధిలో 2400 మంది రైతులకు రూ.16 కోట్లు బకాయిలు అందాల్సి వుంది. దేశవ్యాప్తంగా చెరకు పండించే అన్ని రాష్ట్రాల్లోనూ రైతన్న రోడ్డెక్కుతున్నాడు. విత్తనం మొదలు కోత వరకూ చెరకు సాగులో ముఖ్య భూమిక పోషించే మహిళా రైతులు, వ్యవసాయ కార్మికులు ఈ ఉద్యమాల్లో అగ్రపీఠిన నిలబడి పోరు సల్పుతున్నారు. పంజాబ్, హర్యానా, ఉత్తరప్రదేశ్, కర్ణాటక ఇప్పుడు ఆంధ్రప్రదేశ్..రాష్ట్రమేదైనా ఉమ్మడి సమస్య బకాయిలే. మార్కెట్‌లో చక్కెర ధర రోజురోజుకూ పెరుగుతూ పోతోంది. కిలో రూ.50కి సమీపించింది. అటు వినియోగదారులపైనా భారాలు వేసి ఇటు రైతులకు చెల్లింపులు ఎగ్గొట్టి లాభాలు దండుకుంటున్న మిల్లుల యాజమాన్యాలపై పాలకులు చర్యలకు ఉపక్రమించకపోవడమే బకాయిలు పేరుకుపోవడానికి అసలు కారణం. రైతుల ఆందోళనకు కొన్ని చోట్ల ప్రభుత్వాలు దిగొస్తున్నాయి.



## టీఎస్ యుటిఎఫ్ మండల కమిటీ ఎన్నిక

బోనకల్, నవంబర్ 6 ప్రజాపాలన ప్రతినిధి: మండల కేంద్రంలోని స్థానిక సాయిబాబా కళ్యాణ మండపంలో జరిగిన టీఎస్ యుటిఎఫ్ మండల మహాసభలో యుటిఎఫ్ మండల కమిటీ ని ఎన్నుకోవడం జరిగినది. మండల ప్రధాన కార్యదర్శి గా గుగులోతు రామకృష్ణ ,మండల అధ్యక్షుడిగా బి ప్రీతం ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది. ఈ మండల కమిటీలో ఉపాధ్యక్షులుగా కంభం రమేష్, పి.సుశీల, కోశాధికారిగా ఆలస్యం పుల్లారావు, కార్యదర్శులుగా కే అనిల్ కుమార్ ,ఎం సి ఆర్ చంద్ర ప్రసాద్, కే శ్రీనివాసరావు,పీ నరసింహారావు, కే గోపాల్ రావు, కె సౌభాగ్య లక్ష్మి, కె నాగలక్ష్మి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఎన్నికైన సభ్యులు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికై తాము ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటామని,ఉపాధ్యాయులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని, సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి వాటికి పరిష్కార మార్గం చూపే విధంగా కృషి చేస్తామని అన్నారు.

## ఆ ళ్ళపాడులో మిషన్ భగిరద మంచినీటి సరఫరా చేయాలి :సర్పంచ్ మర్రి తిరుపతిరావు




బోనకల్, నవంబర్ 6 ప్రజా పాలన ప్రతినిధి: బోనకల్ మండలం అళ్లపాడు గ్రామంలో గత మూడు రోజులుగా మీషను భగీరథ మంచి నీరు రావడం లేదని గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని సర్పంచ్ మర్రి తిరుపతి రావు అన్నారు. కలకోట వద్ద పైప్ లైన్ పగిలి నీళ్లు రావడం లేదు లైన్ మేన్లు అడిగి తే మేము సమ్మేలో ఉన్నాం కావున మేము పనిలో లేము అని అంటూన్నారు. పై ఆది కారు లను సంప్రదించి వారి యొక్క సమస్యలు పరిష్కారం చేయాలిసీ ఉంది అని అన్నారు. ఆంతవరకు వరకు మంచినీరు వచ్చేపరిస్థితి లేదు కావునా ప్రభుత్వం వేంటనే మిషన్ భగీరథ వర్కర్ల సమస్యలు పరిష్కారం చేసి ఆళ్లపాడు గ్రామానికి మంచి నీటిని అందించాలని అధికారులను సర్పంచ్ మర్రి తిరుపతిరావు కోరడం జరిగింది.

## యాసంగిలో వరి వద్దు.. ప్రభుత్వం కొనదు: నిరంజన్ రెడ్డి

హైదరాబాద్: “తెలంగాణలో యాసంగిలో వరి వేయవద్దు?.. ప్రభుత్వం కొనలేదని బదనాం వద్దు” అన్నారు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి. యాసంగి పంటల సాగుపై ప్రభుత్వ వైఖరి వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. “తెలంగాణ రాష్ట్రం నుంచి యాసంగి వరి వడ్లను, బాయిల్డ్ రైస్‌ను భవిష్యత్‌లో ఎఫ్‌సీఐ కొనుగోలు చేయదని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. దానికి అనుగుణంగానే ప్రభుత్వ విధానం ప్రకటిస్తున్నాం. యాసంగిలో వరి వేయవద్దు.. దానికి బదులు ఇతర పంటలు వేసుకోవాలి” అని తెలిపారు. “విత్తన కంపెనీలతో ఒప్పందం ఉంటే రైతులు యాసంగిలో వరి సాగు చేయవచ్చు. రైస్ మిల్లులతో ఒప్పందం కుదుర్చుకున్న రైతులు వరి వేసుకోవచ్చు. అయితే వీటిని ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని అనుకోవద్దు. రాష్ట్ర ప్రభుత్వాలకు ఎక్స్‌పోర్ట్ అనుమతులు ఉండవు. రైతుల వద్ద వ్యవసాయ ఉత్పత్తులు కొనుగోలు చేయాల్సిన బాధ్యత కేంద్రానిదే. కేంద్రంలో అధికారంలో ఉన్నవారు తప్పుడు ప్రచారం చేస్తున్నారు. రైతులు అర్థం చేసుకోవాలి. రాష్ట్ర ప్రభుత్వాన్ని బదనాం చేయడానికి కొన్ని పార్టీలు ప్రయత్నిస్తున్నాయి” అని నిరంజన్ రెడ్డి తెలిపారు.

## హైదరాబాద్ నగరవాసులకు గుడ్‌న్యూస్.. అందుబాటులోకి రానున్న ఫంక్షన్ హాళ్లు, మోడల్ స్మశాన వాటికలు

హైదరాబాద్, : నవంబర్ 6 (ప్రజాపాలన ప్రతినిధి) హైదరాబాద్ నగరం ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు పొందిన నేపథ్యంలో జంటనగరాల్లోని ప్రజలకు మౌలిక సదుపాయాలను కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం, జీహెచ్‌ఎంసీ కృషి చేస్తోంది. ఇందులో భాగంగా నిరుపేద ప్రజల అవసరాలను గుర్తించి వారి కమ్యూనిటీ అవసరాల కోసం మల్టీపర్పస్ ఫంక్షన్ హాళ్ల నిర్మాణాలను జీహెచ్‌ఎంసీ చేపట్టింది. మొత్తం రూ. 34కోట్ల రూపాయల అంచనా వ్యయంతో 14 పనులను చేపట్టింది. బేగంపేట సర్కిల్ లో బన్సిలాల్ పేట్, బోయాగుడ పోలీస్ స్టేషన్ ప్రక్కన, నెహ్రూ నగర్ పార్క్ మారేడు పల్లి, పఠాన్ చెరువు సర్కిల్ లో చైతన్య నగర్, సికింద్రాబాద్ సర్కిల్ లో సీతాఫల్ మండి టి.ఆర్.టి క్వాటర్స్, ఎల్.బి నగర్ సర్కిల్ పరిధిలో గాంధీ విగ్రహం వద్ద, గాంధీ నగర్ రామంతపూర్ గాంధీ నగర్ 4 ఫేస్, కె.పి.హెచ్.బీ కాలనీ గాజులరామారం మొత్తం 8 పనులు రూ. 23.73 కోట్ల వ్యయంతో పూర్తయ్యాయి.

రూ. 46 కోట్లతో మోడల్ స్మశాన వాటికల నిర్మాణం

అలాగే సుమారు రూ. 46 కోట్ల అంచనా వ్యయంతో రెండు దశల్లో 33 మోడల్ స్మశాన వాటికల నిర్మాణాలు చేపట్టారు. మొదటి దశలో రూ. 24.13కోట్ల అంచనా వ్యయంతో 24 పనులు చేపట్టగా మొత్తానికి మొత్తం పూర్తయ్యాయి. స్మశాన వాటికలకు ప్రహరీగోడ ఇతర మౌలిక వసతులు అయిన వాచ్ ఏరియా, బర్నింగ్ ప్లాట్ ఫాం, ప్రేయర్ హాల్ వెయిటింగ్ ఏరియా, సిట్టింగ్ గ్యాలరీ, పార్కింగ్ స్థలం, ఆఫీస్ స్థలం, అంత్యక్రియలకు సంబందించిన ఐటమ్స్ షాప్, లైటింగ్ ఇతర అవసరమైన వసతులు కల్పించారు. రెండో దశలో రూ. 21.77 కోట్ల అంచనా వ్యయంతో 9 పనులు చేపట్టగా అందులో 3 పనులు పూర్తి కాగా మిగితా పనులు వివిధ అభివృద్ధి దశలో ఉన్నాయి. అసంపూర్తిగా ఉన్న పనులను నిర్దేశించిన కాల వ్యవధిలో పూర్తి చేయనున్నట్లు జీహెచ్ఎంసీ అధికారులు ఓ ప్రకటనలో తెలిపారు.

## యుటిఎఫ్ బోనకల్ మండల ఎనిమిదవ మహాసభ

**పాల్గొన్న జిల్లా యుటిఎఫ్ అధ్యక్షులు జి వి నాగమల్లేశ్వరరావు**




బోనకల్లు, నవంబర్ 6 ప్రజా పాలన ప్రతినిధి: తెలంగాణ రాష్ట్రంలో బదిలీలు ప్రమోషన్ షెడ్యూల్ ను వెంటనే ప్రకటించాలని యు టి ఎఫ్ జిల్లా అధ్యక్షులు జి.వి నాగమల్లేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బోనకల్ సాయిబాబా కళ్యాణ మండపం నందు యు టి ఎఫ్ బోనకల్ మండల అధ్యక్షులు కే రమేష్ అధ్యక్షతన మండల మహాసభ జరిగింది. ఈ మహాసభకు ముఖ్యఅతిథులుగాగా బోనకల్ మండల ఎంపీపీ కంకణాల సౌభాగ్యం, జెడ్ పి టి సి సుధీర్ బాబు, మండల విద్యాశాఖాధికారి శ్రీమతి ఎం.ఇందిరా జ్యోతి, యు టి ఎఫ్ జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ వి.రాంబాబు , జిల్లా కార్యదర్శి లక్ష్మణరావు,బోనకల్ , మధిర మండలం ప్రధాన కార్యదర్శులు గుగులోతు రామకృష్ణ , షేక్ నాగూర్ వలి హాజరయ్యారు. ఈ సందర్భంగా యు టి ఎఫ్ జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ ఈ సంవత్సరం పెరిగిన విద్యార్థుల నమోదుకు తగినట్లుగా పాఠశాలల్లో ఉపాధ్యాయులను నియమించాలని తక్షణమే బదిలీలు ప్రమోషన్లు నిర్వహణకు అవసరమైన చర్యలు తీసుకోవాలని, పాఠశాలల్లో తక్షణమే స్కావెంజర్ల ను నియమించాలని, ట్రెజరీ బిల్లులపై ఫైనాన్స్ శాఖ వారి కంట్రోల్ తొలగించాలని ఈ సందర్భంగా కోరారు. కోవిడ్ నుండి కోలుకొని పాఠశాలలు ప్రారంభమై ఇప్పుడిప్పుడే గాడిన పడుతున్న ఈ తరుణంలో కోవిడ్ మూడో దశ ప్రభావం పడకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో మధిర డివిజన్ కార్యాలయ కోశాధికారి బీమ శంకర రావు, మండల ఉపాధ్యక్షులు ఎం సి ఆర్ చంద్ర ప్రసాద్, కోశాధికారి పి. పుల్లారావు, కె.అనిల్ కుమార్, పి గోపాల్ రావు, పి సుశీల, పీ, నరసింహారావు, కె.సౌభాగ్య లక్ష్మి, బి ప్రీతం, తదితరులు పాల్గొన్నారు.

## కామేపల్లి యస్ఐగా తొలిసారి బాధ్యతలు స్వీకరిస్తున్న కుష్ కుమార్ అభినందనలు

**ట్రైనీ యస్ ఐ.. గా నేలకొండపల్లి లో మంచి గుర్తింపు**

**కుష్ కుమార్ ని అభినందించిన పలువురు పార్టీ నాయకులు, జర్నలిస్టులు**



పాలేరు నవంబర్ 6 ప్రజాపాలన ప్రతినిధి :నేలకొండపల్లి మండల లో యస్. ఐ. గా ట్రైనింగ్ పూర్తి చేసుకున్న పూలోజు. కుష్ కుమార్.. కామేపల్లి మండలం పోలీస్ స్టేషన్ యస్. హెచ్. ఓ. గా పోస్టింగ్ ఇచ్చారు. గత రెండు సంవత్సరాలుగా నేలకొండపల్లి లో ట్రైనీ యస్. ఐ. భాద్యతలు నిర్వహిస్తూ.. వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ప్రజా ప్రతినిధులతో పాటు సామాన్య ప్రజలతో మమేకమై తమ సమస్యల పరిష్కారానికి తమదైన శైలిలో విచారించి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవటంలో శిక్షణ కాలాన్ని కుష్ కుమార్ సద్వినియోగం చేసుకున్నారు. ఓ పక్క శిక్షణ తీసుకుంటూనే మరోవైపు ప్రజల మన్ననలు పొందారని మండల ప్రజలు వాపోతున్నారు. భవిష్యత్తులో కుష్ కుమార్ పోలీసు శాఖలో తనదైన ముద్ర వేసుకోని ఉన్నతాధికారులు మన్ననలతో పాటు సామాన్య ప్రజల అభిమానాన్ని పోందాలని కోరుకుంటున్నారు. నేలకొండపల్లి లో విధులు నిర్వహించిన విధంగానే కారేపల్లి మండలం లో విధులు నిర్వహించాలని దానికి దైవబలం తో పాటు ప్రజల ఆశీస్సులు కూడా కుష్ కుమార్ కి ఉండాలని నేలకొండపల్లి మండల ప్రజలు కోరుకుంటున్నారు.. పాలేరు నియోజకవర్గం స్నేహ టివి. ప్రజాపాలన ప్రతినిధి గంజికుంట్ల వెంకన్న.. మరియు పోలీస్ సిబ్బంది ఏ.యస్.ఐ. రాఘవయ్య, హెడ్ కానిస్టేబుల్ కిషన్, కానిస్టేబుల్ మల్లయ్య, శ్రీశైలం, నర్సింహారావు, దశరథ్, హుస్సేన్, శ్రీనివాస్, రమ, తదితరులు అభినందనలు తెలిపారు.

## పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న తంబూరి దయాకర్రెడ్డి



బోనకల్ ,నవంబర్ 6 ప్రజా పాలన ప్రతినిధి: మండల పరిధిలోని రాపల్లి గ్రామంలో గుడిపూడి రామకృష్ణ మనవడి మొదటి పుట్టినరోజు సందర్భంగా చిన్నారిని ఆశీర్వదించిన పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇంచార్జి తు%శీ% బూరి దయాకర్ రెడ్డి , రాష్ట్ర మార్క్ఫెడ్ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్ , ఈ సందర్భంగా దయాకర్రెడ్డి మాట్లాడుతూ చిన్నారి మున్ముందు మరెన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మందడపు తిరుమల రావు ,మండల నాయకులు ఉమ్మినేనీ కృష్ణ ,తోటకూర వెంకటేశ్వర రావు , సంద్ర కిరణ్ , కోయి నేని ప్రదీప్ , గొడుగు కృష్ణ , సాధినేని రాంబాబు ,నరసింహారావు , బండి వెంకటేశ్వర్లు , నల్లి బోయినా కృష్ణ , గ్రామ శాఖ అధ్యక్షులు తోట ప్రసాద్ , నరేష్ , రవి ,కృష్ణ ,ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## పత్తి రైతులు నాణ్యతా ప్రమాణాలు పాటించాలి: జిల్లా కలెక్టర్ భారతి హొళ్ళికేరి

మంచిర్యాల బ్యూరో, నవంబర్ 6, ప్రజాపాలన : జిల్లాలో ప్రభుత్వ ఆదేశాల ప్రకారం సి.సి.ఐ. నిబంధనల మేరకు రైతులు పత్తిని నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని జిల్లా కలెక్టర్ భారతి హొళికేరి అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ మధుసూదన్నాయక్ తో కలిసి పత్తి కొనుగోలుపై జిల్లా వ్యవసాయ మార్కెటింగ్ శాఖలు, ఇతర అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 1 లక్షా 60 వేల ఎకరాలలో పత్తి సాగు చేయడం జరిగిందని,



ఎకరానికి 6-7 క్వింటాళ్ళ చొప్పున దాదాపు 11 లక్షల క్వింటాళ్ళ పత్తి దిగుబడి వస్తుందని పేర్కొన్నారు., 2021-22 సంవత్సరానికి గాను ప్రభుత్వం ఒక క్వింటాల్కు 6 వేల 25 రూపాయల మద్దతు ధర నిర్ణయించడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర రైతులకు లాభదాయకంగా ఉన్నందున రైతులు దళారులను నమ్మి మోసపోకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. లైసెన్స్ కలిగిన వారి వద్ద పత్తి విక్రయించడంతో పాటు విక్రయానికి సంబంధిత రశీదులు, మద్దతు ధర, తూకంలలో నష్టపోకుండా సంబంధిత అధికారులు రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. రైతులు కొనుగోలు కేంద్రాలకు వచ్చే సమయంలో తప్పనిసరిగా ఆధార్ కార్డు, బ్యాంక్ ఖాతా పుస్తకం వెంట తీసుకురావాలని సూచించారు. జిన్నింగ్ మిల్లులలో అగ్ని ప్రమాదాలు జరుగకుండా సంబంధిత అగ్నిమాపక అధికారులు పర్యవేక్షిం చాలని తెలిపారు. అనంతరం మద్ధతు ధర, ప్రోత్సాహకాలు, నాణ్యతా ప్రమాణాలు, ఇతర వివరాలతో కూడిన గోడప్రతులను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి వినోదక్కుమార్, జిల్లా మార్కెటింగ్ అధికారి గజానంద్, జిన్నింగ్ మిల్లుల యజమానులు, అగ్నిమాపక శాఖ అధికారి, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

**18 సం.లు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కు నమోదు చేసుకోవాలి**

18 సం॥లు వయస్సు నిండిన ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కు నమోదు చేసుకొని దేశాభివృద్ధిలో కీలకమైన ఓటు వేసి సమర్థవంతమైన నాయకత్వాన్ని ఎన్నుకోవాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి భారతి హొళికేరి తెలిపారు. ఈ మేరకు ఒక ప్రకటనలో విడుదల చేశారు. ఓటు అనేది భారత రాజ్యాంగం ప్రజలకు కల్పించిన హక్కు అని, ఈ హక్కును అర్హత గల అందరు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ నెల 30వ తేది లోపు అర్జీదారు తమ ధరఖాస్తులను బూత్ స్థాయి అధికారికి కాని, తహశిల్దారు కార్యాలయములో కాని అందజేయాలని, ఆన్లైన్లో https://www.nvsp.inపోర్టల్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు. ఓటరు జాబితాపై ప్రజల నుండి అభ్యంతరాలు స్వీకరించేందుకు ప్రత్యేక ఓటరు నమోదు శిబిరాలను ఈ నెల 7, 27, 28 తేదీలలో నిర్వహించడం జరుగుతుందని, బూత్ స్థాయి అధికారి ముసాయిదా ఓటరు జాబితా ప్రతులతో అన్ని పోలింగ్ కేంద్రాలలో అందుబాటులో ఉండి దరఖాస్తులు స్వీకరించాలని తెలిపారు.

## జిల్లా ఆస్పత్రి సేవలు బేష్!

**డాక్టర్ల కృషివల్లే ప్రసవాల్లో రెండో స్థానం**

**జడ్పీ చైర్‌పర్సన్ సునీతారెడ్డి**



వికారాబాద్ బ్యూరో 06 నవంబర్ ప్రజాపాలన : జిల్లా ఆస్పత్రిలో వైద్య సేవలు బేషుగ్గా ఉన్నాయని జడ్పీ చైర్‌పర్సన్ పట్నం సునీతారెడ్డి అన్నారు. వైద్యుల కృషివల్లే ప్రసవాల్లో వరుసగా రాష్ట్రస్థాయిలో రెండో స్థానం వచ్చిందన్నారు. జిల్లా ఆస్పత్రిలోలో జిల్లాకు చెందిన వారికే కాకుండా మహబూబ్‌నగర్, కర్ణాటక సరిహద్దు గ్రామాల నుంచి వచ్చే రోగులకు, గర్భిణీలకు వైద్య సేవలు అందుతున్నాయన్నారు. ఇప్పటికే జిల్లా పరిషత్ నుంచి ఆస్పత్రి అభివృద్ధికి ఇదివరకే రూ.60 లక్షలకు పైగా నిధులు కేటాయించి పనులు చేయించడం జరిగిందని గుర్తు చేశారు. అయితే రానున్న రోజుల్లో ఆస్పత్రిలో ప్రసవాలు రాష్ట్రంలోనే మొదటి స్థానంలో వచ్చేల వైద్యులు కృషిచేయాలని సూచించారు. అయితే ఆస్పత్రికి వచ్చే గర్భిణీలకు సాధారణ ప్రసవాలు జరిగేల చూడాలని అన్నారు.

## మహిళా విభాగం మండలంలో నూతన కమిటీ ఎన్నిక



ఇబ్రహీంపట్నం నవంబర్ 6 (ప్రజాపాలన ప్రతినిధి) :ఇబ్రహీంపట్నం మండల టిఆర్ఎస్ మహిళా విభాగం అధ్యక్షురాలు గా మధవి ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి ఆదేశాల మేరకు . మండల పార్టీ అధ్యక్షులు బుగ్గ రాములు ఎంపిక చేయడం జరిగింది. ఈ సందర్భంగా పీ మాధవి అధ్యక్షురాలు మాట్లాడుతూ మహిళలకు పార్టీలో లో ఉన్నత పాత్ర నాకు కల్పించినందుకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. టిఆర్ఎస్ పార్టీని గ్రామ గ్రామాన తిరుగుతూ మండల అభివృద్ధి చేసే విధంగా నా వంతు సహకారం ఉంటుందని మహిళలను ప్రతి గ్రామంలో చైతన్యవంతం చేస్తూ పార్టీకి కార్యకర్తలు గా తీసుకొచ్చి పార్టీని మరింత ప్రతిష్ఠ చేయడంలో ముందు ఉంటానని ఆమె అన్నారు ఉపాధ్యక్షులు విజయలక్ష్మి పుష్ప చెరుకూరి మంగా ప్రధాన కార్యదర్శి తాళ్ల గూడా సువర్ణ కార్యదర్శులు భారతమ్మ లలిత. అనిత, విజయలక్ష్మి కోశాధికారి సత్తమ్మ. కమిటీ సభ్యులు యాదమ్మ. విజయలక్ష్మి. ఎర్ర జ్యోతి. దుబ్బాక లావణ్య. శివరాలజ్యోతి. లతొ పూర్తి కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.

## తాండూరు ప్రభుత్వ ఆసుపత్రిలో రికార్డు స్థాయి ప్రసవాలు

**ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రవిశంకర్**



వికారాబాద్ బ్యూరో 06 నవంబర్ ప్రజాపాలన : వికారాబాద్ జిల్లా తాండూరు ప్రభుత్వ ఆసుపత్రిలో రికార్డు స్థాయి ప్రసవాలు జరిగాయని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రవిశంకర్ అన్నారు.రాష్ట్రంలో రెండవ స్థానంలో జిల్లా ఆసుపత్రిలో ప్రసవాలు జరగడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల మొత్తం ప్రసవాలు 782 కాగా ఇందులో సాధారణ ప్రసవాలు 433. సిజేరియన్ 329 అని వివరించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేసే గైనకాలజిస్ట్ స్టాఫ్ నర్స్ లాబ్ టెక్నీషియన్స్ కింది స్థాయి ఉదోగులు ప్రతి ఒక్కరి కృషితోనే ఈ ఘనత సాధ్యమైందన్నారు. ప్రభుత్వ ఆసుపత్రి ఇంకా మునుముందు తీసుకుపోవాలని ఆయన ఆకాంక్షించారు. నర్సింగ్ కళాశాల గురించి పై అధికారులతో చర్చించినట్లు తెలియజేశారు. త్వరలో నర్సింగ్ కళాశాల వచ్చేటట్లు ప్రయత్నాలు చేస్తున్నామని స్పష్టం చేశారు.

## ప్రజా సమస్యలు తెలుసుకుంటున్న ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి



మేడిపల్లి, నవంబర్ 6 (ప్రజాపాలన ప్రతినిధి) :ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి రామంతాపూర్ డివిజన్ శారదా నగర్లో పాదయాత్ర చేస్తూ ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. శారదా నగర్లోని గల్లి గల్లి తిరుగుతూ అక్కడ ఉన్న సమస్యలు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, వీధుల్లో ,ట్రాన్స్ఫార్మర్ల వద్ద పేరుకుపోయిన చెత్త చెదారాన్ని వెంటనే శుభ్రపరచాలని పారిశుద్ధ నిర్వహణ, సంబంధిత మున్సిపల్ సిబ్బందికి,అధికారులను ఆదేశించారు ,రేషన్ దుకాణంలో బియ్యం సరుకుల పంపిణీ ప్రక్రియ పరిశీలించారు. అదేవిధంగా శారద నగర్ బస్తీ దవాఖాన సందర్శించి ప్రజలకు అందుబాటులో ఉంటూ మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్య సిబ్బందికి తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు, ఉప్పల్ మున్సిపల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ అరుణ కుమారి ,జలమండలి అధికారులు జనరల్ మేనేజర్ జాన్ షరీఫ్, డీజీఎం శ్రీధర్ రెడ్డి, ఏ ఈ సత్యనారాయణ, ఎస్ డబ్ల్యు డి ఈ చందన, డి ఈ నాగమణి, శారదా నగర్ కాలనీ మాజీ అధ్యక్షులు బాలరాజు యాదవ్, టీఆర్ఎస్ నాయకులు జనుంపల్లి వెంకటేశ్వర రెడ్డి, గడ్డం రవి కుమార్, గరిక సుధాకర్, రామంతపూర్ డివిజన్ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎండీ ముస్తాక్, ప్రధాన కార్యదర్శి జెసిబి రాజు ఉపాధ్యక్షులు సాజన్ ,బాలకుమార్ ,తిప్పని సంపత్ ,సూరం శంకర్, శివ, శ్రీను, ప్రశాంత్, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలన్ని వెంటనే ప్రారంభించాలని ధర్నా



యాదాద్రి నవంబర్ 6 వలిగొండ ప్రజా పాలన ప్రతినిధి : మండలంలో రైతుల పండించిన వరి ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని భారతీయ జనతా పార్టీ ధర్నా భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ,జిల్లా అధ్యక్షులు పీవీ శ్యామ్ సుందర్ రావు పిలుపు మేరకు మండల అధ్యక్షులు నాగేల్లి సుధాకర్ గౌడ్ ఆధ్వర్యంలో శనివారంమండల కేంద్రంలోని మార్కెట్ యార్డ్ ను జిల్లా, మండల నాయకులు సందర్శించి మార్కెట్లో రైతుల సమస్యలను తెలుసుకొని తర్వాత రాజీవ్ గాంధీ విగ్రహం దగ్గర ధర్నా చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా మండల కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు రావుల పద్మారెడ్డి మాట్లాడుతూ మండల కేంద్రంలోని మార్కెట్లలో రైతులు ధాన్యం పోసి నెల రోజులు గడుస్తున్నా ప్రభుత్వం కనీసం పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని కొనుగోలు విషయంలో కాలయాపన చేస్తూ రైతులు బాధపడే విదంగా వ్యవహారిస్తోందని అన్నారు. ధాన్యం కొనుగోళ్లు ఎప్పుడు ప్రారంభిస్తారో రైతులకు చెప్పాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో ధాన్యం పోసి నెల రోజులు గడుస్తున్నా ప్రభుత్వం ధాన్యం కొనుగోలు ప్రారంభించకపోవడం వల్ల రైతులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారని మరో వైపు అకాల వర్షాల వల్ల ధాన్యం మొత్తం తడిసి రంగు మారే పరిస్థితి వచ్చిందని వెంటనే కొనుగోళ్లను ప్రారంభించాలని తడిసిన ధాన్యాన్ని ఏ గ్రేడ్ కిందనే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. మరోవైపు యాసింగి సీజన్ ప్రారంభం అవుతున్నటువంటి సందర్భంలో నేటికి ధాన్యం కొనుగోలు చేసే విషయంలో ప్రభుత్వం ఏమాత్రం ప్రకటన చేయకపోవడం దుర్మార్గమని దీనివల్ల రైతులు చాలా ఇబ్బందులకు గురి అవుతున్నారని అన్నారు మరియు పాలిథిన్ కవర్ల కిరాయిలవల్ల రైతులు మరింత నష్టపోతారని వెంటనే కొనుగోళ్లు ప్రారంభించి గడువును ప్రకటించాలని మార్కెట్లలో పాలిథిన్ కవర్లను రైతులకు ప్రభుత్వమే అందుబాటులో ఉంచాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేయడం జరిగింది. టిఆర్ఎస్ నాయకులు,రాష్ట్ర అధికారులు రైతులు వరి పండించే విషయంలో పత్రిక సమక్షంలో తప్పుడు కూతలు కూస్తు రైతుల ఆగ్రహానికి గురి అయ్యారని దానికి నిదర్శనమే హుజురాబాద్ లో టిఆర్ఎస్ ఓటమి పాలైంది ఇప్పటి కైనా ఆ మాటను వెనక్కి తీసుకొని రైతులకు క్షమాపణ చెప్పాలని ఈ సందర్భంగా వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు బంధారపు లింగస్వామి, రాచకొండ కృష్ణ,సీలోజు శ్రీ రాములు,స్థానిక ఉప సర్పంచ్ వైసోళ్ల మత్యగిరి,కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు రావుల పద్మారెడ్డి,బచ్చు శ్రీనివాస్,మండల ప్రధాన కార్యదర్శులు మారోజు అనిల్ కుమార్,వెలిమినేటి వెంకటేష్, బొడిగే ఆనంద్,బిజై వై ఎం మండల అధ్యక్షులు రేగురి అమరెందర్, జనార్దన్ రెడ్డి, అంజమ్మ, మహేష్,సంకబుడ్డి హరికృష్ణ,గోగు మహేష్,సోమ నవీన్,వైసోళ్ల హరీష్,శశి కుమార్ పాల్గొన్నారు.

## జగదేవి పేట, కొండాపూర్, సంఖ్యన పల్లి లో వరి కొనుగోలు కేంద్రాలు:చఎం.పి.పి కునమల్లలక్ష్మీ లింగయ్య.



వెల్గటూర్, నవంబర్ 06 (ప్రజాపాలన ప్రతినిధి) : ప్రాథమిక సహకార కేంద్రం ఎండపల్లి ఆధ్వర్యంలో జగదేవి పేట, కొండాపూర్, సంకెనపెల్లి గ్రామాలలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎం.పి.పి కునమల్ల లక్ష్మీ- లింగయ్య శనివారం రోజు ప్రారంభించారు. కొండపల్లి సహకార సంఘం పరిధిలో వరి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఎండ పెల్లి సహకార సంఘం అధ్యక్షులు గూడ రామ్ రెడ్డి, ఏ.ఎం.సి మాజీ చైర్మన్ ఏలేటి కృష్ణారెడ్డి, రైతు బంధు మండల కో- ఆర్డినేటర్ చుక్క శంకర్, రావు మూడు గ్రామాల సర్పంచులు గాగిరెడ్డి లింగమ్మ రాజేశ్వర్ రెడ్డి, తాటిపర్తి రాజవ్వ, ముల్కల గంగారం, ఎం.పి.టి.సి లు జాడీ సుజాత రాజేశం, సప్పా జ్యోతి-రాజు, తె.రా.స మండల శాఖ అధ్యక్షులు సింహాచలం జగన్, రైతు అనుబంధ అధ్యక్షులు మారం జగన్మోహన్ రెడ్డి, నాయకులు దుర్గం శ్రీనివాస్, గంగాధర్, శేఖర్, కొదురుపాక అనిల్, పీతంబర్ రావు, మహేందర్ రెడ్డి, ఎండపల్లి సర్పంచ్ మారం జలంధర్ రెడ్డి, ఉప సర్పంచ్ మైలారపు సతీష్ రైతులు పాల్గొన్నారు.


ప్రజాపాలన

జాతీయ తెలుగు దినపత్రిక తెలుగురాష్ట్రాల్లో విస్తృత పర్చేందుకు మా బిజినెస్ అసోసియేట్స్‌ను మీకు పరిచయం చేస్తున్నాం. దిగువ ఇవ్వబడిన బిజినెస్ అసోసియేట్స్ 'ప్రజాపాలన' జాతీయ తెలుగు దినపత్రికలో వార్తా సంబంధ విషయాల్లో,ప్రకటనలు స్వీకరించేందుకు,ప్రజాపాలన దిన పత్రిక చందా విషయమై ఎప్పుడూ మీకు అందుబాటులో ఉంటారు.

బిజినెస్ అసోసియేట్స్-టెలిఫోన్ నెంబర్లు

| | | |
|---|---|---|
| కడమంచి నారాయణ దాస్ | చేవెళ్ల | 9849526878 |
| డి. వరప్రసాద్ | తెల్లాపూర్ | 9553999990 |
| గణేష్ | బాలాపూర్ | 7993047109 |
| నరోత్తమ్‌రెడ్డి | మేడిపల్లి | 9346970159 |
| వెంకటచారి | మందమర్రి | 9440868581 |
| వెంకటస్వామి | మంచిర్యాల | 9515048103 |
| కళ్యాణ్ సి.ఎం. | కూకట్‌పల్లి | 7842672389 |
| ఎం. గైబులు | వికారాబాద్ | 9704570475 |
| జి.వి. శైలజ | శేర్లింగంపల్లి | 8919627871 |
| సత్య కిషోర్ | సిద్దిపేట | 6309723472 |
| బోడ మనోహర్ నంద | కరీంనగర్ | 9492417684 |
| బోడ మమత | జగిత్యాల | 9491127684 |
| ఓవి.దుర్గారావు | భద్రాద్రి కొత్తగూడెం | 9581872881 |
| జె.రాంబాబు | అశ్వరరావుపేట | 9505678245 |
| బి.శ్రీకాంత్ | భద్రాచలం | 9398430470 |
| సి.సుధీర్‌కుమార్ | సుజాతనగర్ | 9701992529 |
| రాజేందర్ ప్రసాద్ | ఖమ్మం | 7013953536 |
| పి.ఎన్.శ్రీనివాస్ | మధిర | 9030821362 |
| గంజిగుంట్ల వెంకన్న | పాలేరు | 9848895405 |
| ఆర్.రాజేశ్వర్ రావు | మయూర్ సెంటర్ | 9160400339 |
| మాలేడు నరేందర్ | ఖమ్మం రూరల్ | 8074550397 |
| టివిస్.చక్రవర్తి | ఖమ్మం టౌన్ | 9948327333 |
| కె.సత్యం | పటాన్‌చెరు | 9866500289 |
| కోన.నరసింహారావు | మధిర రూరల్ | 9949426541 |
| ఆర్.శ్రీనివాస్ | ఎర్రుపాలెం మండలం | 8501020885 |
| బుక్య.శ్రీను | బోనకల్ | 868810293 |
| రత్నకిషోర్ నందు | ఎర్రుపాలెం | 7416156349 |


# ఈ శ్రమ్ పేర్లు నమోదు చేసుకోండి

**బెల్లంపల్లి మునిసిపల్ చైర్ పర్సన్ జక్కుల శ్వేత**



బెల్లంపల్లి నవంబర్ 6 ప్రజా పాలన ప్రతినిధి: కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన ఈ ఈ శ్రమ కార్డులు పొందేందుకు ఆయా వార్డుల్లో ఉచిత నమోదు కేంద్రాలను ఏర్పాటు చేస్తామని అని ప్రతి ఒక్కరు అసంఘటిత కార్మికులు వారి వారి పేర్లను నమోదు చేసుకొని లబ్ధి పొందాలని బెల్లంపల్లి మునిసిపల్ చైర్ పర్సన్ జక్కుల శ్వేత అన్నారు. శనివారం నాడు స్థానిక మున్సిపల్ కార్యాలయంలో లో పలు మున్సిపల్ సిబ్బందికి ఈ సిమ్ కార్డులను అందించేందుకు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో లో ఆమె మాట్లాడుతూ తూ ప్రభుత్వ ఆదేశాల మేరకు స్థానిక ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య సూచనల మేరకు పట్టణంలోని అసంఘటిత కార్మికులకు (నిర్ణీత వేతనాలు లేని, ఈ ఎస్ ఐ, పి ఎఫ్, పయోజనాలు పొందని వారు) ఈ- శ్రమ్ కార్డ్ లు జారీ చేసినట్లు ఆమె తెలిపారు. ఈ సందర్భ పట్టణంలోని అసంఘటిత కార్మికులందరికి పట్టణ వార్డ్ కౌన్సిలర్ల ఆధ్వర్యంలో ఉచిత నమోదు కార్యక్రమము నిర్వహించడ%శీ% జరుగుతుందని ప్రతీ ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్డు వల్లరెండు లక్షల ప్రమాద భీమా, మరియు ప్రభుత్వ సంక్షేమ పథకాలలో మొదటి ప్రదాన్యత లభిస్తుందని, ఇంకా ఇతరత్రా ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని వాటన్నింటిని పొందడానికి పట్టణ కౌన్సిల్ %ు% కో ఆప్షన్ సభ్యులు తమ వార్డ్ లోని అసంఘటిత కార్మికులందరికి ఈ-శ్రమ్ పట్ల సరైన అవగాహన కల్పించాలని ఆమే కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ కౌన్సిల్ సభ్యులు బొడ్డు నారాయణ,దామెర శ్రీనివాస్,కొమ్ముల సురేష్ , కమిషనర్ జంపాల రజిత, మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధికి నోచుకోని గట్ల గౌరవరం గ్రామపంచాయతీ

ఎర్రుపాలెం నవంబర్ 6 ప్రజా పాలన ప్రతినిధి: మండలంలోని గట్ల గౌరవరం పంచాయితీ ఆంధ్రా కు దగ్గరగా ఉండటం వలన పంచాయతీకి నిధులు సరిపోక





రోడ్లు సరిగ్గా లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న గట్ల గౌరవరం పంచాయతీ ప్రజలు. సర్పంచ్ వెర్రి వెంకట్రావు మాట్లాడుతూ మా గ్రామం ఆంధ్రాకి సరిహద్దుగా ఉంది కాబట్టి ఎంతో మంది అధికారులు మా గ్రామానికి కూడా వచ్చి వెళ్లడం జరిగింది. కానీ ఇంతవరకు మా గ్రామాన్ని పట్టించుకునే నాధుడు లేడు. మా గ్రామంలో రోడ్లు సరిగా లేక, సత్యనారాయణపురం నుండి గట్ల గౌరవరం వెళ్లే రోడ్డు అధ్వానంగా మారిపోయింది. రోడ్డుమీద కి పిచ్చి మొక్కలు కూడా వచ్చి రోడ్డు కనపడకుండా ఉండటం చాలా బాధాకరం. ఎన్నిసార్లు ఆర్అండ్బి అధికారులకు చెప్పినా ఫలితం లేకుండా పోయింది. వర్షం వస్తే రోడ్డు మొత్తం గుంతలు పడి నీరు అక్కడే నిలిచి ఉండటం, రాత్రుళ్లో వచ్చే ప్రయాణికులకు ఇబ్బంది కరంగా మారింది. చాలామంది కింద పడటం జరిగింది. సర్పంచ్ అయిన నేను విన్నవించేది ఏమిటంటే అధికారులు మా గ్రామాన్ని పరిశీలించాల్సిందిగా కోరుతున్నాను.

# విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ



బెల్లంపల్లి, నవంబర్ 6, ప్రజా పాలన ప్రతినిధి: ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ఉండేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి కె, చంద్రశేఖర్రావు విద్యార్థులకు ఉపయోగపడే వస్తువులన్నింటిని అందిస్తున్నారని వాటిని ఉపయోగించుకొని విద్యార్థులు ఏ లోటు లేకుండా విద్యను అభ్యసించి అభివృద్ధి చెందాలని మంచిర్యాల జిల్లా పరిషత్ ఉపాధ్యక్షులు తోంగల సత్యనారాయణ అన్నారు. శనివారం బెల్లంపల్లి పట్టణం లోని సాంఘిక సంక్షేమ గురుకుల బాలుర పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య చొరవతో విద్యాభివృద్ధికి ఎంతో శ్రద్ధ తీసుకుంటున్నాడని, పాఠశాలకు భవనాలు, కళాశాల నిర్మాణాలు వాటికి పర్మిషన్ లు తెప్పిస్తూ స్థానిక విద్యార్థులు దూరప్రాంతాలకు పోకుండా అన్ని రకాల విద్యలను ఇక్కడే అభ్యసించే విధంగా తగిన ఏర్పాట్లు చేస్తున్నారని, అందులో భాగంగానే స్థానికంగా ఉన్న ప్రభుత్వ సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాలలో ప్రభుత్వం అందించిన దుప్పట్లు ఇతర పరికరాలను వస్తువులను విద్యార్థులకు నేను అందించడం ఎంతో గర్వంగా ఉందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో తొంగల సత్యనారాయణ, స్థానిక ఎం పి పి గోమాస శ్రీనివాస్, ప్రిన్సిపల్ సైదులు , సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు అందజేసిన ఎమ్మెల్యే



బెల్లంపల్లి , నవంబర్ 6 ప్రజా పాలన ప్రతినిధి: ముఖ్యమంత్రి సహాయ నిధి డబ్బులు లబ్ధిదారులకు నేరుగా అందడం ఒక వరం లాంటిదని ఈ వరాన్ని దుర్వినియోగం చేసుకోకుండా సద్వినియోగానికి ఉపయోగించుకోవాలని బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య అన్నారు. శనివారం నాడు తన విడిది కార్యాలయంలో బెల్లంపల్లి మండలం సోమగూడెం గ్రామానికి చెందిన రమాదేవికి 56 వేల రూపాయల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు ను ఆయన అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ప్రమీలగౌడ్ , తెరాస నాయకులు గోపాల్, వాసుదేవ్, భీమాగౌడ్ , కౌన్సిలర్ కొక్కెర చంద్రశేఖర్, దాగం శంకరమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## మేరు సంగం మహా సభను జయప్రదం చేయండి



బెల్లంపల్లి నవంబర్ 6 ప్రజా పాలన ప్రతినిధి: ఆదివారం హైదరాబాదులోని ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో నిర్వహించనున్న పదమూడవ రాష్ట్రస్థాయి మేరు సంఘం మహాసభను జయప్రదం చేయాలని బెల్లంపల్లి పట్టణ మేరు సంఘం నాయకులు ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం నాడు బెల్లంపల్లి లో ఏర్పాటుచేసిన ఒక కార్యక్రమంలో ఆత్మీయ సమ్మేళన వివాహ పరిచయ వేదిక పోస్టర్ను వారు విడుదల చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ మేరు కులస్తులు విద్య, రాజకీయ, ఉపాధి, ఉద్యోగ, రంగాల్లో వెనుకబడి ఉన్నారని మేరు కులస్తులు అందరూ ఐక్యంగా ఉంటూ ఎదగడం కోసం ప్రయత్నించాలని వారన్నారు, ఈ మహాసభలో పెద్ద ఎత్తున వివాహ పరిచయ వేదికను కూడా ఏర్పాటు చేశారని కావున బెల్లంపల్లి నియోజకవర్గం లోని ప్రతి గ్రామంలో ఉన్న మేరు కుటుంబ సభ్యులందరూ అధిక సంఖ్యలో పాల్గొని ఈ సభను విజయవంతం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి పట్టణ మేరు సంఘం అధ్యక్షులు శంకర్, గౌరవ అధ్యక్షుడు పొడి శెట్టి రాజనర్సు, కార్యదర్శి కీర్తి రాము, బుచ్చిబాబు, తదితర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## వ్యాక్సినేషన్ గ్రామ ప్రజలు వేయించుకోవాలి



ఇబ్రహీంపట్నం అక్టోబర్ 6 ప్రజాపాలన ప్రతినిధి : ఇబ్రహీంపట్నం మండలంలోని ఉప్పరిగూడ గ్రామంలో కోవిడ్ వాక్సినేషన్ ఇవ్వడం జరుగుతుంది ఈ కార్యక్రమంలో లిసర్పంచ్‌లి లిబూడిదలి లిరామ్‌లి లిరెడ్డిలి గారు మాట్లాడుతూ గ్రామంలో ఉన్నటువంటి 18 సంవత్సరాలు పైబడిన ప్రతి ఒక్కరూ వ్యాక్సినేషన్ వేయించుకోవాలని కోరారు మన గ్రామంలో మిగిలిన సుమారు 20 మంది వ్యాక్సినేషన్ వేయించుకొని వారు ఉన్నారు వారు కూడా వచ్చి వ్యాక్సిన్ తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నరసింహారెడ్డి కో ఆప్షన్ సభ్యులు మడుపు గోపాల్ బోసు పెల్లి చంద్రశేఖర్ ఎం పళ్ళ ఉపేందర్రెడ్డి నరుకుడు శ్రీనివాస్ బత్తుల వెంకటేష్ తెరాస గ్రామ శాఖ అధ్యక్షులు నల్లోల రమేష్ వైద్యాధికారి విజయలక్ష్మి కార్యదర్శి రిషిక నేత ఆశా వర్కర్లు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# పోషకాహార దినోత్సవం



యాదాద్రి నవంబర్ 6 వలిగొండ ప్రజా పాలన ప్రతినిధి పోషకాహారంతోనే ఆరోగ్యంమనం తీసుకునే ఆహారం మీదనే ఆరోగ్యం ఆధారపడి ఉంటుందని వేములకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ సుమన్ కళ్యాణ్,ఆరోగ్య పర్యవేక్షకుడు నాశబోయిన నరసింహులు అన్నారు. శనివారం మండల పరిధిలోని చిత్తాపురం గ్రామంలో నిర్వహించిన గ్రామ ఆరోగ్య పోషకాహార దినోత్సవం కార్యక్రమానికి వారు హాజరై గర్భిణీలకు,బాలింతలకు పోషకాహారం పట్ల అవగాహన నిర్వహించి వారు మాట్లాడుతూ నేడు మహిళలు 50 శాతానికి పైగా రక్తహీనతతో బాధపడుతున్నారనీ,ఐరన్ పుష్కలంగా ఉండే ఆకుకూరలు తీసుకోవటం ద్వారా రక్తంలో హిమోగ్లోబిన్ శాతం పెరుగుతుందన్నారు. కాయగూరలు, పప్పులు, గుడ్లు పాలతో పాటు ఏ సీజన్ లో లభ్యమయ్యే పండ్లు ఆ సీజన్లో తప్పకుండా తీసుకోవాలన్నారు. ప్రతీ గర్భిణీ స్త్రీ నెల నెలా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మరియు ప్రభుత్వ ఆసుపత్రిలో తప్పకుండా వైద్యాధికారి చేత హెల్త్ చెకప్ చేయించుకోవాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలోనే కాన్పు కావాలన్నారు. రెండేళ్ళలోపు పిల్లలందరికీ తప్పకుండా అన్ని రకాల టీకాలు సకాలంలో ఇప్పించాలన్నారు. కరోనా నివారణకు అందరూ వాక్సిన్ తీసుకొని,కోవిడ్ మార్గదర్శకాలు పాటించాలన్నారు. అనంతరం పిల్లలకు వ్యాధినిరోధక టీకాలు వేశారు. ఈ కార్యక్రమంలో ఆషా కార్యకర్త కవిత, అంగన్ వాడి టీచర్ జి.మంజుల, ఆయా, గర్భిణి స్త్రీలు, బాలింతలు, మహిళలు పాల్గొన్నారు.

## ఎస్‌బిఐ లైఫ్ ఇన్సూరెన్స్ వారి ఆధ్వర్యంలో పోటీలు



రాయికల్ , నవంబర్ 06, (ప్రజాపాలన ప్రతినిధి): ఎస్‌బిఐ లైఫ్ ఇన్సూరెన్స్ వారి ఆధ్వర్యంలో తాట్లవాయి ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు డ్రాయింగ్ కాంపిటీషన్ నిర్వహించి, విజేతలకు బహుమతులు ప్రధానం చేయడం జరిగింది... ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రాగి సాగారిక శ్రీనివాస్, యూనిట్ మేనేజర్ రాజేందర్,అడ్వైజర్ మహిపాల్, వార్డ్ సభ్యులు గడ్డం రాజేశం, యూత్ నాయకులు ఆంజిత్, గ్రామశాఖ అధ్యక్షుడు కంది రంజిత్ మరియు ఉపాధ్యాయురాలు చంద్రకళ పాల్గొన్నారు...

# నేను పుట్టి పెరిగిన ప్రపంచం..



బిఎన్.రాములు

## హైదరాబాద్ రాజ్యంలో జగిత్యాల

ప్రస్తుతం జగిత్యాల ఒక జిల్లా కేంద్రం. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత 10 జిల్లాలను 33 జిల్లాలుగా మార్చినక్రమంలో జగిత్యాల జిల్లాగా ఏర్పడింది. భారతదేశంలో హైదరాబాద్ అతి పెద్ద రాజ్యం. శతాబ్దాల తరబడి హైదరాబాద్ రాజ్యం స్వతంత్ర రాజ్యంగా కొనసాగింది. ఔరంగజేబు పతనానంతరం అసఫ్‌జాహి వంశపాలనలో ఇండియన్ యూనియన్‌లో విలీనమయ్యే దాకా స్వతంత్ర రాజ్యంగా కొనసాగింది. హైదరాబాద్ రాజ్యం తెలంగాణ, కర్నాటక, మహరాష్ట్ర జిల్లాలతో కలిసి వుండేది.

హైదరాబాద్ రాజ్యంలోని పూర్వ కరీంనగర్ జిల్లాలోని ప్రస్తుత జగిత్యాల జిల్లా ఊరు ప్రత్యేకంగా, ప్రణాళికా బద్ధంగా రూపొందించినట్టుగా వుంటుంది. ఊరు పొందిక చాళుక్యుల, కాకతీయుల రాజ్యాల విధానం ప్రకారం పొందించినట్టు అన్పిస్తుంది. అయితే పొలాస గ్రామమే జగిత్యాల కన్నా ప్రాచీనం. చాళుక్య రాజుల, బేతరాజుల కాలంలో పొలాస రాజధానిగా కొనసాగింది. పొలాస వల్లనే జగిత్యాల ప్రాముఖ్యత పెరిగింది.

జగిత్యాల కులాల, వాడల పొందిక (టోపోగ్రఫీ) ఇలా వుండేది. పడమరన ఎస్సీలు ఖిలాగడ్డ దాకా వుండేవాళ్లు. వారి సమీపంలో కటికవాళ్లు, ముస్లిమ్‌ల వాడలు వుండేవి. పడమర–దక్షిణ మూలలో చాకలివాడ. క్లాక్‌టవర్ చుట్టూ సమీపంలో వైశ్యులు, వంజరివాళ్లు, వైశ్యుల తరువాత విశ్వబ్రాహ్మణులు, వారి తరువాత పద్మశాలీల ఇళు వుండేవి. క్లాక్ టవర్ ఉత్తరం దిక్కున ముస్లిమ్‌లు, మున్నూరు కాపులు, మేదరివాళ్లు, కుర్మలు, గొల్లలు, బెస్తలు, గూళ్లోల్లు, ఎస్సీలు వుండేవాళు . క్లాక్‌టవర్ తూర్పున గౌడులు, మోచీలు (చెప్పులు చేసేవాళ్లు), పద్మశాలీలు, మంగళివాళ్లు వుండేవాళ్లు. పురాణి పేటలో వైశ్యులు, పద్మశాలీలు, విశ్వబ్రాహ్మణులు. కొత్తబస్టాండు, బాలాజీ టాకీసు మధ్యలో మళ్లీ ఎస్సీవాడ వుండేది.

జగిత్యాలలో పడమట దిక్కున ఖిలా ఉంటుంది. ఖిలాకు పడమరన కండ్లపెల్లి చెరువు, ఉత్తర దిశ దాకా ఆవరించి ఉంటుంది. ఉత్తర దిక్కు ఈశాన్యాన ముప్పారపు చెరువు. తూర్పున మోతె చెరువు. మోతె చెరువు నిండితే ముప్పారపు చెరువులోకి వస్తాయి. దక్షిణాన చింతకుంట చెరువు, ధర్మసముద్రం చెరువు, ఆవరించి ఉంటుంది. ఇలా జగిత్యాల చుట్టూతా నాలుగువైపులా నాలుగైదు చెరువులు ఆవరించుకొని ఉంటాయి.

జగిత్యాల ఖిలా మొఘల్ గవర్నర్ నవాబు మీర్జా ఇబ్రహీం కాలంలో రక్షణ కోసం నిర్మించబడింది. 1747లో జఫరుద్దౌలా నిర్మింపజేశాడు. ఫ్రెంచి ఇంజనీర్లు దీనిని నక్షత్రాకారంలో రూపొందించారు. అందులో మా చిన్నప్పుడు మందుగుండు సామగ్రి, ఫిరంగి తోపులు కూడా చూశాము. దానికున్న పెద్ద దర్వాజాను పొయ్యిల కట్టెలకు కొట్టుకొని పోయారు. ఖిలా చుట్టూతా పెద్ద కందకం అందులో ఎప్పుడూ నీళ్ళుండేవి. తామరపూలు, కల్వపూలు, ఇతర తీగలు అందులో అందంగా వికసిస్తుండేవి. కాలక్రమంలో చుట్టూతా కట్టుకున్న ఇండ్లవాళ్ళు వారి డ్రైనేజీని కందకంలోకి మళ్లించడం వల్ల కాలుష్యం అయిపోయింది.

(మిగతాభాగం రేపటి సంచికలో..)

## మాల మహానాడు కార్యకర్త నర్సింహకు ఘన నివాళి అర్పించిన చెన్నయ్య



హైదరాబాద్ నవంబర్ 6 ప్రజాపాలన ప్రతినిధి: మాల మహానాడు కార్యకర్త నర్సింహకు ఘన నివాళులు అర్పించిన జాతీయ అధ్యక్షుడు చెన్నయ్య. బంజారాహిల్స్ రోడ్ నెంబర్ 11 ఉదయ నగర్ కాలనీలో శనివారం నాడు అనారోగ్యంతో మరణించిన మాల మహానాడు కార్యకర్త నరసింహ భౌతిక కాయానికి మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు చెన్నయ్య నివాళులర్పించారు. నర్సింహ కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. మాల మహానాడు నర్సింహ కుటుంబానికి అండగా ఉంటుందని పేర్కొన్నారు. మాల మహానాడు కార్యకర్తగా నర్సింహ చేసిన సేవలను పలువురు కొనియాడారు.

## ఆర్ వి స్వామి సిండికేట్ ఆధ్వర్యంలో రెండో రోజు మహా అన్నదానం



మధిరనవంబర్6 ప్రజా పాలన ప్రతినిధి స్వామి అయ్యప్ప అన్నదాన సేవ సమితిఅర్.వి స్వామీ సిండికేట్ వారి ఈ సందర్భంగా మాట్లాడుతూ రెండో రోజు దాతల సహకారంతో మహా అన్నదాన కార్యక్రమం చేసినట్లు తెలిపారుఆర్ వి సిండికేట్ ఆధ్వర్యంలో ప్రతిరోజు అదేవిధంగా రెండోరోజు దాత జరిగిన అన్నదాన కార్యక్రమానికి దాత శ్రీ తేళ్ల వాసుదేవరావు , అన్నదాత మాట్లాడుతూ అన్నం పరబ్రహ్మ పరబ్రహ్మస్వరూపిణి అయ్యప్ప స్వామి అన్నదానం చేయటం ఎంతో తృప్తిగా ఉందని తెలిపారుఇలాంటి అన్నదాన కార్యక్రమం మధిరలో తలపెటినందుకు అర్.వీ సిండికేట్ వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అలాగే మాలాధారులు అందరూ పాల్గొనాలని కోరారు మరియు ఈ మండల దీక్ష దిగ్విజయంగా పూర్తిచేయాలని కోరారు

## శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో అన్నదాన కార్యక్రమం



మధిర నవంబర్ 6 ప్రజా పాలన ప్రతినిధి :మధిర వర్తక సంఘం లో వేంచేసి ఉన్న శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి వారి దేవాలయంలో కమిటీ వారి ఆధ్వర్యంలో ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి శనివారం అన్నదాన కార్యక్రమాన్ని దాతలు విజయ రామకృష్ణ ధర్మపత్ని లక్ష్మి రజిని, చేడే. సీతారాములు ధర్మపత్ని పద్మావతి సహకారంతో స్వామి సతీష్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. వారు తెలిపారు ఈ సందర్భంగా దాతలు మాట్లాడుతూ తూ అన్నదానం చేయ అన్నం పరబ్రహ్మ స్వరూపం పేదలకు అన్నదానం చేయడం వల్ల మాకు మా కుటుంబానికి తృప్తిగ్గా ఉందని తెలిపారుఈకార్యక్రమంలోవాసవి కన్యక్షా పరమేశ్వరి దేవాలయం అధ్యక్షులు కపిలవాయి జగన్ మోహన్ రావు

## పోడు రైతులకు పట్టాలు: ఎంపీపీ గోమాస శ్రీనివాస్



బెల్లంపల్లి నవంబర్ 6 ప్రజా పాలన ప్రతినిధి: రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పోడు వ్యవసాయ దారులకు పట్టాలు ఇప్పించే కార్యక్రమంలో భాగంగా బెల్లంపల్లి మండలంలోని వివిధ గ్రామ పంచాయతీల పరిధిలో పోడు భూములను సాగు చేసుకుంటున్న వ్యవసాయదారుల భూములకు పట్టాలు ఇప్పించేందుకు ప్రభుత్వం మార్గదర్శకాలు విడుదల చేసిందని, సాగుకు సంబంధించిన ఆధారాలను సంబంధిత రెవెన్యూ అధికారులకు చూపించి పట్టాలు పొందాలని, ఈ అవకాశాన్ని అన్ని మండలం లోని ప్రతి పౌరుడు సాగుదారులు వినియోగించుకోవాలని బెల్లంపల్లి ఎంపీపీ గోమాస శ్రీనివాస్ అన్నారు. శనివారం నాడు బెల్లంపల్లి మండల పరిధిలోని కన్నాల గ్రామంలో ఏర్పాటు చేసిన "పోడు భూములకు పట్టాల మంజూరు" అనే అంశం పైన ఏర్పాటు చేసిన అవగాహన సదస్సు కు ముఖ్య అతిథిగా హాజరై ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ స్వరూప–వెంకటస్వామి , ఎంపీఓ శ్రీనివాస్, వార్డుసభ్యులు, ఇతర ప్రజాప్రతినిధులు, పలువురు తెరాస నాయకులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## వడ్ల కొనుగోలు కేంద్రాన్నిప్రారంభించిన ఎమ్మెల్యే డా.సంజయ్



జగిత్యాల, నవంబర్ 06 ( ప్రజాపాలన ప్రతినిధి): జగిత్యాల రూరల్ మండలం గుట్రాజ్ పల్లి గ్రామంలో రజక పిఏసిఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ ప్రారంభించినారు. గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ రామ ఆలయ నిర్మాణం భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన మల్లేష్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు బాల ముకుందం, ప్యాక్స్ చైర్మన్ సందీప్ రావు సర్పంచులు, ఎంపీటీసీలు, రైతు బంధు సమితి మండల అధ్యక్షులు రవీందర్ రెడ్డి, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పాదయాత్రకు బ్రహ్మారథం పడుతున్నప్రజలు



ఇబ్రహీంపట్నం అక్టోబర్ 6 ప్రజాపాలన ప్రతినిధి.మంచాల.మండలం వైయస్సార్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైయస్ షర్మిల చేపట్టిన ప్రజా ప్రస్థానం పాదయాత్ర నల్గొండ జిల్లా మర్రిగూడ మండలంలో కొనసాగుతున్న పాదయాత్ర లో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మాదగోని జంగయ్య గౌడ్ పాల్గొని వైయస్ షర్మిలకు సంఘీభావం తెలిపారు ఈ సందర్భంగా మాట్లాడుతూ వైయస్ షర్మిల తెలంగాణ రాష్ట్ర ప్రజలకు నేను ఉన్నాను అంటూ భరోసా ఇచ్చి మాట ఇస్తే మడమ తిప్పను అని ప్రజా సమస్యలు తెలుసు కోవటానికి తెలంగాణ రాష్ట్రం లోని అన్ని నియోజకవర్గ లో ప్రతి గ్రామం వెళ్లి ప్రజల సమస్యలు తెలుసుకోవాలి వారికి అండగా నిలవాలి అని ఒక ధ్రువ సంకల్పంతో పాదయాత్ర మొదలు పెట్టిన మహిళ నాయకురాలు రాజన్న బిడ్డ వైయస్ షర్మిల గారు పాదయాత్ర లోబాగంగా ఏ గ్రామానికి వెళ్లిన వైయస్ షర్మిల కు పార్టీ లకు అదితంగా అపురూప స్పందన రాజా శేఖర రెడ్డి కూతురు వచ్చింది అంటు వృదులు వికలాంగులు ఆప్యాయంగా వైయస్ షర్మిల ను పలకరింపు పాదయాత్ర లో వైయస్ షర్మిల గారికి ప్రజల నుండి వస్తున్న ఆదరణ తట్టుకోలేక అధికార పార్టీ నాయకుల గుండెలో రైలు పరిగెడుతున్నాయి అది చూసి తట్టుకోలేక కొంత మంది రాజకీయ నాయకులు ఇష్టం వచ్చి నట్లు విమర్శలు చేయడం పనిగా పెట్టు కున్నారు అలాంటి రాజకీయ నాయకులకు రాబోయే రోజుల్లో ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని అన్నారు శాంతి యుతంగా ఎండనక వాననక పాదయాత్ర చేస్తూ. ప్రజా సమస్యలు తెలుసుకుంటూ ప్రభుత్వం పై పోరాటం చేస్తూ ముందుకు సాగుతున్న వైయస్ షర్మిలకు తెలంగాణ రాష్ట్ర ప్రజలు రాబోయే రోజుల్లో బ్రామ్మ రథం పట్టడం కాయం అన్నారు. ఈ కార్యక్రమంలో భువనగిరి పార్లమెంట్ కన్వీనర్ ఇరుగు సునీల్ కుమార్ కో కన్వీనర్ యండి అత్తహార్ సీనియర్ నాయకుడు యండి. వాహిద్ బాయి భువనగిరి పార్లమెంట్ స్టీరింగ్ కమిటీ సభ్యుడు గోరెంకాల నందకుమార్ ముదిరాజ్ మంచాల మండలం నాయకులు కర్నాటి ముఖేష్ గౌడ్ అంజయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## యాదాద్రీ ఆలయ గోపుర బంగారు తపడానికి 5 లక్షలు విరాళంగా అందజేసిన కార్పొరేటర్ రాజేశ్వరి అంజిరెడ్డి



మేడిపల్లి, నవంబర్ 6(ప్రజాపాలన ప్రతినిధి) :ముఖ్యమంత్రి కేసీఆర్ పిలుపు మేరకు యాదాద్రి శ్రీలక్ష్మీ నరసింహ స్వామి దేవాలయ విమాన గోపురం బంగారు తాపడం కోసం 5 లక్షల రూపాయలను విరాళంగా పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ 26వ డివిజన్ కార్పొరేటర్ పప్పుల రాజేశ్వరి అంజి రెడ్డి అందజేశారు. మంత్రి చామకూర మల్లారెడ్డి పిలుపు మేరకు స్పందించిన కార్పొరేటర్ పప్పుల రాజేశ్వరి అంజిరెడ్డి తను సొంతంగా 5 లక్షల రూపాయలను తన డివిజన్ ప్రజల తరఫున శుక్రవారం నాడు మేడిపల్లి ఆంజనేయ స్వామి గుడి ప్రాంగణంలో జరిగిన సదర్ ఉత్సవాలలో మేయర్ జాక్కా వెంకట్ రెడ్డి, డిప్యూటీ మేయర్ కుర్ర శివ కుమార్ గౌడ్,కార్పొరేటర్లు,కో ఆప్షన్ సభ్యులు మరియు ప్రజలందరి సమక్షంలో మంత్రి మల్లారెడ్డికి అందజేశారు. డివిజన్ ప్రజలు మరియు పిర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి మల్లారెడ్డి ద్వారా యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి మాకు కల్పించిన అదృష్టంగా భావిస్తున్నామని కార్పొరేటర్ రాజేశ్వరి అంజి రెడ్డి పేర్కొన్నారు.

## గోవిందాపురం ఎ గ్రామంలో ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు




బోనకల్, నవంబర్ 6 ప్రజాపాలన ప్రతినిధి: మండల పరిధిలోని గోవిందాపురం ఎ గ్రామంలో పారిశుద్ధ్యం లో భాగంగా సర్పంచ్ బాగం శ్రీను వాసరావు అదర్వం లో రైతు వేదిక సమీపంలో ఉన్న పిచ్చి మొక్కల ను తొలగించడం జరిగింది.మరియు గ్రామంలో ట్రాక్టర్ లో చేత్త సెకరణ చేయడం జరిగింది . అనంతరం సర్పంచ్ భాగం శ్రీనివాసరావు మాట్లాడుతూ గ్రామంలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంలో ప్రజలందరి బాధ్యత కూడా అవసరమని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బాగం శ్రీను వాసరావు ,మరియు గ్రామ పంచాయితీ మల్టీ పర్పస్ వర్కర్ దార సురేష్, మౌలాలి,మరియు గ్రామ పంచాయితీ కార్యదర్శి హిమబిందు పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆళ్లపాడు లో వేగవంతంగా వ్యాక్సినేషన్ ప్రక్రియ



బోనకల్, నవంబర్ 6 ప్రజాపాలన ప్రతినిధి: మండల పరిధిలోని ఆళ్ళపాడు గ్రామంలో కోవిడ్ వ్యాక్సినేషన్ ప్రక్రియ వేగవంతంగా జరుగుతోంది. శుక్రవారం సర్పంచ్ మర్రి తిరుపతి రావు ఆధ్వర్యంలో ఏఎన్ఎం తిరుపతమ్మ మరియు వైద్య సిబ్బంది కూటమిగా ఏర్పడి గ్రామంలో వ్యాక్సినేషన్ ప్రక్రియ నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మర్రి తిరుపతిరావు మాట్లాడుతూ ప్రజలందరూ అపోహలు వీడి వ్యాక్సిన్ వేయించుకోవాలని , వ్యాక్సిన్ వల్ల ఎలాంటి దుష్ప్రభావాలు లేవని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం తిరుపతమ్మ, గ్రామపంచాయతీ కార్యదర్శి పరశురాం,ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## పెట్రోల్, డీజిల్ పై రాష్ట్ర ప్రభుత్వం వ్యాట్ ను తగ్గించాలి



ఇబ్రహీంపట్నం అక్టోబర్ 6 ప్రజాపాలన ప్రతినిధి :యాచారం మండలం పరిధిలో అయ్యవారిగుడ ఉప సర్పంచ్ నక్క మహేందర్ ఆయున మాట్లాడుతూ..దేశవ్యాప్తంగా ఇటీవలె జరిగిన ఉప ఎన్నికల ఫలితాల తర్వాత కేంద్ర ప్రభుత్వం పెట్రోల్, డీజిల్ పై వ్యాట్ ను తగ్గించి పెట్రోల్ పై 5 రూపాయలు, డీజిల్ పై 10 రూపాయలు తగ్గించి వాహన దారులకు ఉపశమనం కల్పించారు.కేంద్ర ప్రభుత్వ నిర్ణయం తర్వాత కొన్ని రాష్ట్రాలు కూడా పెట్రోల్, డీజిల్ పై వ్యాట్ ని తగ్గించి ఆయా రాష్ట్రాలలో ధరలను తగ్గించి వాహన దారులకు ఉప శమనం కల్పించారు.రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పెనుభారంగా మారిన పెట్రోల్, డీజిల్ పై వ్యాట్ ను తగ్గించి వాహనదారులకు దరలను అందుబాటులోకి తేవాలి. పెను బారంగా మారిన నిత్యావసర వస్తువుల ధరలను తగ్గించి ప్రజలకు అందుబాటులోకి తేవాలి.

## రూరల్ ఎస్సై రమేష్ ను సత్కరించిన మధిర మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు



మధిర నవంబర్ 6 ప్రజా పాలన ప్రతినిధి : మధిర మండల కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో మధిర రూరల్ ఎస్ఐ గా పార్టీలకు అతీతంగా సమర్ధవంతంగా పనిచేసి. మధిర మండలం లోని గ్రామాల్లో శాంతిభద్రత లు పటిష్టంగా అమలు పర్చి, అందరి మన్ననలు పొందిన రూరల్ ఎస్సై రమేష్ బదిలీపై వెళ్తున్న సందర్భంగా సన్మానం చేసి వీడ్కోలు తెలియజేస్తూ,భవిష్యత్తు లో మరిన్ని ఉన్నత పదవులు పొందాలి అని కోరారుఈ కార్యక్రమంలో మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూరంసెట్టి కిషోర్ మధిర మండల ఎస్సీసెల్ అధ్యక్షుడు దారా బాలరాజుసర్పంచ్ పులి బండ్ల చిట్టిబాబు మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అద్దంకి రవికుమార్ పట్టణ బీసీ సెల్ అధ్యక్షులు బిట్ర ఉద్దండయ్యామాజీ సర్పంచ్ కర్నాటి రామారావు కాంగ్రెస్ నాయకులు మువ్వ వెంకయ్య బాబు, జింకల కోటేశ్వరరావు, ఆదిమూలం శ్రీనివాసరావు, మాగం ప్రసాద్మొదలగు వారు పాల్గొన్నారు.




## టీజర్ తో పక్కాగా అంచనాలు పెంచే పనిలో మారుతి!



ఏ సినిమా అయినా ఎలా ఉంటుందనేది థియేటర్ కి వస్తేనే తెలుస్తుంది. హీరో ఎలా చేశాడు .. హీరోయిన్ అందాలను ఎలా ఆరబోసింది .. కామెడీ ఎలా ఉంది? ఇలాంటివన్నీ థియేటర్లలోకి అడుగుపెట్టిన తరువాతనే తెలుస్తాయి. థియేటర్ వరకూ రప్పించడంలో టైటిల్ ప్రధానమైన పాత్రను పోషిస్తుందనేది మాత్రం ఎవరూ కాదనలేని వాస్తవం. ఎందుకంటే సరైన టైటిల్ పెట్టకపోవడం వలన .. కామన్ ఆడియన్స్ కి అర్థంకాని విధంగా టైటిల్స్ డిజైన్ చేయించడం వలన దెబ్బతిన్న సినిమాలు చాలానే కనిపిస్తాయి.అందువల్లనే దర్శకుడు మారుతి తన సినిమాల టైటిల్స్ విషయంలో చాలా కేర్ తీసుకుంటాడు. సాధ్యమైనంతవరకూ క్యాచీ టైటిల్స్ పెడతాడు. తన మొదటి సినిమా నుంచి ఆయన అదే పద్ధతిని ఫాలో అవుతూ వస్తున్నాడు. 'ఈ రోజుల్లో' .. 'బస్టాప్' .. 'కొత్త జంట' .. భలే భలే మగాడివోయ్' .. 'బాబు బంగారం' .. 'మహానుభావుడు' .. ఇలా వాడుకలో ఉన్న మాటలనే ఆయన తన సినిమాలకి టైటిల్స్ గా పెట్టేసి జనానికి మరింత దగ్గరగా తీసుకుని వెళుతుంటాడు. ఇక 'మంచిరోజులు వచ్చాయి' కూడా ఆ దార్లో నడిచివచ్చిందే.ఇక ఈ సినిమా తరువాత మారుతి నుంచి 'పక్కా కమర్షియల్' రానుంది. గోపీచంద్ – రాశి ఖన్నా జంటగా నటించిన ఈ సినిమాను యూవీ క్రియేషన్స్ – గీతా ఆర్ట్స్ 2వారు నిర్మించారు. సాధారణంగా ఏ పనిచేయాలన్నా అందులో ఎంతో కొంత లాభం ఉంటేనే తప్ప అడుగుముందుకు వేయనివాళ్లను ఉద్దేశించి 'వాడు పక్కా కమర్షియల్ రా' అని చెప్పుకోవడం జరుగుతూ ఉంటుంది. మరి ఆ లైన్ పైనే ఈ సినిమా నడుస్తుందేమో చూడాలి. ఈ సినిమా నుంచి ఈ నెల 8వ తేదీ సాయంత్రం 6 గంటలకు టీజర్ ను రిలీజ్ చేయనున్నారు.టీజర్ కి డైలాగ్స్ హైలైట్ గా నిలనున్నాయనీ .. ఇది ఇంతవరకూ మారుతి చేయని జోనర్ అని అంటున్నారు. టీజర్ తోనే అంచనాలు పెంచేయాలనే ఆలోచనతో మారుతి కాస్త గట్టిగానే కసరత్తు చేశాడనే టాక్ వినిపిస్తోంది. అలాగే ఇంతవరకూ గోపీచంద్ చేస్తూ వచ్చిన సినిమాలకు ఈ సినిమా పూర్తి భిన్నంగా ఉంటుందని అంటున్నారు. సత్యరాజ్ కీలకమైన పాత్రను పోషించిన ఈ సినిమాలో రావు రమేశ్ .. అనసూయ భరద్వాజ్ ముఖ్యమైన పాత్రలలో కనిపించనున్నారు. త్వరలోనే ఈ సినిమా విడుదల తేదీని ప్రకటించనున్నారు. కొంతకాలంగా సరైన హిట్ కోసం ఎదురుచూస్తున్న గోపీచంద్ కి ఈ సినిమా ఊరటనిస్తుందేమో చూడాలి

## పాపం బాలీవుడ్ కి ఊతమిచ్చిన ఏకైక కిలాడీ!




మొత్తానికి బాలీవుడ్ మళ్లీ సినిమాలతో కళకళలాడుతోంది. ఉద్ధవ్ ఠాక్రే మహా–ప్రభుత్వం 50 శాతం ఆక్యుపెన్సీతో థియేటర్లకు అనుమతివ్వడంతో వాయిదా పడిన సినిమాలన్నీ ఒక్కొక్కటిగా రిలీజ్ అవుతున్నాయి. ఇక దీపావళి సందర్భంగా అక్కడా సినిమాలు బాగానే రిలీజ్ అయ్యాయి. ఇందులో చెప్పుకోదగ్గ చిత్రం సూర్యవంశీ. అక్షయ్ కుమార్ కథానాయకుడిగా రోహిత్ శెట్టి దర్శకత్వంలో తెరకెక్కిన మాస్ మసాలా యాక్షన్ కామెడీ సినిమా షూటింగ్ సహా అన్ని పనులు పూర్తిచేసుకుని ఎప్పటి నుంచో రిలీజ్ క్యూలో ఉంది. కొన్ని నెలలుగా ఈ సినిమా రిలీజ్ కోసం ఎదురుచూస్తోంది. అయితే ముంబైలో పరిస్థితులు అత్యంత దారుణంగా ఉండటంతో సూర్యవంశీ నిర్మాతలు రిలీజ్ కి ధైర్యం చేయలేకపోయారు. ఎట్టకేలకు కొవిడ్ పరిస్థితులు పూర్తిగా అదుపులో ఉండటం..థియేటర్లు 50 శాతం ఆక్యుపెన్సీతో రన్ అవ్వడంతో ఈ శుక్రవారమే ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఈ సినిమాకు మంచి టాక్ వచ్చింది. సింగం సింబ తర్వాత విడుదలైన కాప్ స్టోరీకి ప్రేక్షకులు బ్రహ్మరథం పడుతున్నారు. దాదాపు 18 నెలలు గ్యాప్ తర్వాత సూర్యవంశీ బాక్సాఫీస్ ని షేక్ చేస్తోంది. కొవిడ్ పీక్స్ లో విడుదలైన బెల్ బాటమ్ పాజిటివ్ రివ్యూలు అందుకుని మరీ నిరాశపరిచినా సూర్యవంశీ మాత్రం రెట్టించిన లాభాలు తీసుకొస్తుందని టాక్ వినిపిస్తోంది.ఈ సినిమా గురించి ట్రేడ్ నిపుణుడు తరుణ్ ఆదర్శ మాట్లాడుతూ.. అద్భుతమైన ఆరంభం... ప్రస్తుతం థియేటర్లో ఆక్యుపెన్సీ చాలా బాగుంది. 50 శాతం పక్కా ఆక్యుపెన్సీతో సినిమా రన్నింగ్ లో ఉంది. ఈ చిత్రం మొదటి రోజు 30 కోట్ల వసూళ్లను క్రాస్ చేస్తుందని అంచనా వేస్తున్నాం అని తెలిపారు. మరో విశ్లేషకుడు కోమల్ నహతా మాట్లాడుతూ.. సూర్యవంశీ వసూళ్లు అసాధారణంగా ఉన్నాయి. తొలి రోజు 25 కోట్లు వసూళ్లు క్రాస్ చేసి ఉంటుంది. ఇలాంటి సమయంలో మంచి వసూళ్లని చారిత్రాత్మకంగానే చెప్పాలి. మహారాష్ట్ర...గోవా..బీహార్..జార?ండ్ రాష్ట్రాల్లో 50 శాతం ఆక్యుపెన్సీతోనే థియేటర్లు నడుస్తున్నాయ న్నారు.సాధారణ రోజుల్లో ఇదే సినిమా తొలిరోజున 40-45 కోట్లకు చేరేదని ఓ అంచనా. కానీ ఇప్పుడు 25 నుంచి 30 కోట్ల మధ్యలో వసూళ్లు ఉంటాయని అంచనా వేస్తున్నారు. ఏది ఏమైనా బాలీవుడ్ కి ఇది ఆశలు పెంచే తరుణమే. సూర్యవంశీతో బౌన్స్ బ్యాక్ అయినట్టేనని చెప్పొచ్చు. తదుపరి బాలీవుడ్ లో రిలీజ్ కానున్న అమీర్ ఖాన్ –నాగచైతన్య లాల్ సింగ్ చద్దాకి ఇది ప్లస్ కానుంది. కోవిడ్ సమయంలో ప్రేక్షకులంతా ఓటీటీకి అలవాటు పడ్డారు. అయినా థియేటర్లు తెరిచే సరికి ఇటువైనే ఆసక్తి చూపిస్తున్నారు. ఇది మంచి పరిణామం. థియేటర్లో నలుగురితో కలిసి సినిమా చేస్తే ఆ కిక్కే వేరుగా ఉంటుందని సౌతిండస్ట్రీలు నిరూపిస్తున్నాయి. ముఖ్యంగా తెలుగు చిత్రసీమలో ఆడియెన్ కి ఈ కల్చర్ ఉండడం కలిసొస్తోంది. విజయాలతో పరిశ్రమలు కంబ్యాక్ అవ్వడంపై ట్రేడ్ నిపుణులు సైతం సంతోషం వ్యక్తం చేసారు.

## "భీమ్లా నాయక్" మాస్ సాంగ్ పై నెక్స్ట్ లెవెల్లో హైప్.!





పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ మరియు రానా దగ్గుబాటి కాంబోలో తెరకెక్కుస్తున్న పక్కా మాస్ ఎంటర్టైనర్ చిత్రం "భీమ్లా నాయక్". టాలీవుడ్ నుంచి రాబోతున్న పలు క్రేజీ మల్టీ స్టారర్ సినిమాల్లో ఇది కూడా ఒకటి. దర్శకుడు సాగర్ కె చంద్ర తెరకెక్కిస్తున్న ఈ సాలిడ్ మాస్ చిత్రం నుంచి మోస్ట్ అవైటెడ్ సాంగ్ "లా లా భీమ్లా" పై ఉన్న హైప్ మాత్రం నెక్స్ట్ లెవెల్ అని చెప్పాలి.దీనిని సినిమా గ్లింప్స్ లో చూసినప్పటి నుంచి మాస్ ఆడియెన్స్ లో విపరీతమైన బజ్ ఉంది. మరి ఫైనల్ గా ఈ సాంగ్ ని అనౌన్స్ చేసే నాటికి అదిరే లెవెల్ హైప్ వచ్చేసింది. ఇప్పుడు సంగీత దర్శకుడు థమన్ కూడా ఇంటర్నెట్ గెట్ రెడీ అమ్మా అంటూ మరింత హైప్ ఎక్కిస్తున్నాడు. ఓవరాల్ గా మాత్రం ఈ మాస్ సాంగ్ పై చాలా అంచనాలు నెలకొన్నాయి. ఇక కంప్లీట్ గా రిలీజ్ అయ్యాక ఎంత మేర రీచ్ అవుతుందో చూడాలి.

## అందంగా నవ్వి గుండెల్లో గిల్లిన బ్యూటీ



బాలీవుడ్ హాట్ బ్యూటీ భూమి పెడ్నేకర్ కెరీర్ మూడేళ్లుగా ఫుల్ స్వింగ్ లో ఉంది. తాను ఏది చేపట్టినా అది సక్సెసవుతోంది. మీడియం బడ్జెట్ సినిమాలతోనే బోలెంత పాపులరైంది. తను నటించిన సినిమాలు ఏడాదికి నాలుగైదైనా రిలీజ్ అవుతున్నాయి. వాటి సక్సెస్ శాతం మెరుగుపడడంతో నటిగా మాత్రం బిజీ అయ్యింది. నటిగా ప్రశంసలు అందుకుంటూ జయాపజయాలతో సంబంధం లేకుండా అవకాశాలతో ముందుకెళ్లిపోతుంది. ప్రస్తుతం అమ్మడి క్యాలెండర్ తిరగేస్తే అరడజనకు పైగానే సినిమాలు చేతిలో ఉన్నాయి. వాటిలో మూడు చిత్రాలు షూటింగ్ పూర్తి చేసుకుని పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లో ఉన్నాయి. ఇందులో చెప్పుకోదగ్గ చిత్రం బదాయి మూడేళ్ల క్రితం బ్లాక్ బస్టర్ అయిన బదాయ్ హెూ చిత్రానికి సీక్వెల్ ఇది. దీంతో బదాయి దో పై అంచనాలు బాగానే ఉన్నాయి. రాజ్ కుమార్ –భూమీ పెడ్నేకర్ జంటగా నటిస్తోన్న ఈ సినిమా ప్రచార చిత్రాలు ఇప్పటికే అంచాల్ని పెంచేస్తున్నాయి. పైగా బాలీవుడ్ లో సీక్వెల్స్ ఫెయిలైన సందర్భాలు చాలా తక్కువ. దాదాపు ప్రతీ సీక్వెల్ కూడా బ్లాక్ బస్టర్ అయింది. ఆ సెంటిమెంట్ బదాయ్ దో కి కూడా కలిసొస్తుందనే నమ్మకం రెట్టింపు అయింది. ఇక్కడ మరో ఇంట్రెస్టింగ్ అప్ డేట్ కూడా ఉంది. బంటీ ఔర్ బబ్లీ–2 సత్యమేవ జయతే–2 భూల్ భూలయ్యా–2 సీక్వెల్స్ పై కూడా భారీ అంచనాలున్నాయి. వీటిలో భారీ వసూళ్లు సాధించే సీక్వెల్ గా ఏది నిలుస్తుందంటూ బాలీవుడ్ లో పెద్ద ఎత్తున పందాలు కూడా నడుస్తున్నాయి. ఆ సంగతి పక్కనబెడితే భూమీ పడ్నేకర్ లెహంగా లుక్ ఒకటి ఇన్ స్టాలో వైరల్ గా మారింది. డిజైనర్ లెహంగాలో భూమి చిరునవ్వులు చిందిస్తూ చూపరులను ఆకట్టుకుంటోంది. ఇక మత్తెక్కించే అందాల ఎరతో మతులు చెడగొడుతోంది ఒకరకంగా.

## బోయపాటి .. బన్నీ కాంబినేషన్ డిమాండ్ మామూలుగా లేదే!



తెలుగులో మాస్ యాక్షన్ సినిమాలు తీయడంలో బోయపాటి సిద్ధహస్తుడు. యాక్షన్ .. ఎమోషన్ ప్రధానంగా ఆయన సినిమాలు సాగుతాయి. అయితే యాక్షన్ అంతా కూడా ఆ సినిమాల్లో ఫ్యామిలీ ఎమోషన్స్ చుట్టూ తిరుగుతూ ఉంటాయి. అందువలన ఆయన సినిమాలకి యూత్ .. మాస్ తో పాటుగా ఫ్యామిలీ ఆడియన్స్ కూడా వస్తుంటారు. బోయపాటి ఇంతవరకూ చేసినది 8 సినిమాలే. వాటిలో 4 సినిమాలు బ్లాక్ బస్టర్ హిట్లు. అలాంటి హిట్లలో అల్లు అర్జున్ తో చేసిన 'సరైనోడు' సినిమా కూడా ఒకటిగా చెప్పుకోవాలి.అల్లు అర్జున్ హీరోగా 2016లో వచ్చిన 'సరైనోడు' సినిమాతో యాక్షన్ పరంగా అల్లు అర్జున్ లోని కొత్త కోణాన్ని బోయపాటి ఆవిష్కరించాడు. గీతా ఆర్ట్స్ బ్యానర్ పై వచ్చిన ఈ సినిమా భారీ వసూళ్లను రాబట్టింది. అల్లు అర్జున్ కెరియర్లోనే చెప్పుకోదగినదిగా నిలిచింది. అందువలన ఇప్పుడు గీతా ఆర్ట్స్ వారు మళ్లీ అల్లు అర్జున్ తో చేయడానికి బోయపాటికి ఛాన్స్ ఇచ్చారు. ఆల్రెడీ ఆయన కథ చెప్పేయడం .. అల్లు అరవింద్ వినేయడం .. బన్నీ గ్రీన్ సిగ్నల్ ఇచ్చేయడం జరిగిపోయాయి. రేపో మాపో ఈ ప్రాజెక్టు పట్టాలెక్కనుంది.బోయపాటి – అల్లు అర్జున్ కాంబినేషన్ కి మంచి క్రేజ్ ఉంది. అందువలన సెట్స్ పైకి వెళ్లకముందే ఈ సినిమాపై అంచనాలు బయల్దేరిపోతున్నాయి. ఈ సినిమా హిందీ డబ్బింగ్ హక్కుల కోసం అప్పుడే పోటీ మొదలైపోయింది అంటున్నారు. 60 కోట్ల నాన్ థియేట్రికల్ ఆఫర్ వచ్చినట్టుగా చెబుతున్నారు. గీతా ఆర్ట్స్ బ్యానర్ కి గల పేరు .. బన్నీ – బోయపాటి కాంబినేషన్ కి గల క్రేజ్ .. హిందీ అనువాద సినిమాల్లో బన్నీ సినిమాలకు ఉన్న ఆదరణ కారణంగా ఈ స్థాయి పోటీ కనిపిస్తోందని అంటున్నారు.ప్రస్తుతం బోయపాటి .. బాలకృష్ణతో చేసిన 'అఖండ' సినిమాకి సంబంధించిన పనుల్లో ఉన్నాడు. ఈ సినిమా షూటింగును పూర్తి చేసుకుని నిర్మాణానంతర కార్యక్రమాలను జరుపుకుంటోంది. భారీ బడ్జెట్ తో నిర్మితమైన ఈ సినిమాతో బాలకృష్ణతో కలిసి హ్యాట్రిక్ హిట్ కొట్టాలనే పట్టుదలతో బోయపాటి ఉన్నాడు. డిసెంబర్లో ఈ సినిమాను విడుదల చేయాలనే ఆలోచనలో ఉన్నట్టుగా తెలుస్తోంది. ఈ సినిమా విడుదల తరువాత బన్నీతో కలిసి బోయపాటి సెట్స్ పైకి వెళతాడు. బాలకృష్ణ తరువాత బోయపాటి రిపీట్ చేసిన హీరో బన్నీనే.

## గీతా ఆర్ట్స్ స్పీడ్ మాములుగా లేదే!


మెగా నిర్మాత అల్లు అరవింద్ స్థాపించిన గీతా ఆర్ట్స్ సంస్థ టాలీవుడ్ లో అగ్రగామి సంస్థగా ఎదిగిన వైనం గురించి చెప్పాల్సిన పనిలేదు. ఎన్నో విజయవంతమైన చిత్రాలతో గీతా ఆర్ట్స్ ఓ బ్రాండ్ ని క్రియేట్ చేసుకుంది. ఆ సంస్థకు తెలుగు చలన చిత్ర పరిశ్రమలో ఎన్నో రికార్డులున్నాయి. అయితే ఇదే తీరున బాలీవుడ్ లోనూ రాణించాలని గీతా ఆర్ట్స్ అక్కడా రెండు దశాబ్దాల క్రితమే అడుగు పెట్టింది. ప్రతిబంద్ సినిమాతో గీతా ఆర్ట్స్ అక్కడా లాంచ్ అయింది. ఆ తర్వాత ది జెంటిల్ మెన్%--.. --%కున్ వారా%--..--%క్యా యేహీ ప్యార్ హై వంటి సినిమాల్ని నిర్మించింది. కానీ అంతగా సక్సెస్ కాలేదు.ఆ తర్వాత పూర్తిగా హిందీ సినిమాల నిర్మాణానికే దూరమైంది. అయితే ఇప్పుడు సినిమా స్వరూపం పూర్తిగా మారిపోయింది. పాన్ ఇండియా..పాన్ వరల్డ్ అంటూ కార్పోరేట్ నిర్మాణ సంస్థలు దూసుకుపోతున్నాయి. ఆ పోటీని తట్టుకుని నిలబడాలంటే పాపులర్ అయిన అన్ని భాషల్లోనూ సినిమాలు నిర్మించాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయి. ఈ నేపథ్యంలో అల్లు అరవింద్ మళ్లీ బాలీవుడ్ ని టార్గెట్ చేసినట్లు కనిపిస్తోంది. ఇప్పటికే అక్కడ ఓ రెండు సినిమాల్ని నిర్మిస్తూ అరవింద్ పర్ఫెక్ట్ ప్లానింగ్ తో దూసుకుపోతున్నారు.

bahujan bazaar బహుజన్ బజార్ WWW.bahujanbazaar.in bahujan bazaar

మిత్రులందరికీ జై భీం

మన పోరాట యోధురాలు ఝల్కారీబాయి చరిత్రను వక్రీకరించి ఝాన్సీ లక్ష్మీబాయి మన చేత చరిత్రను మన చేత ప్రచారం చేయించిన విషయం మీకు తెలుసు దీనికి కారణం మన రచయితలను మనం ప్రోత్సహించకపోవడం అదేవిధంగా మన రచనలు ప్రతి ఊరిలో అందుబాటులో లేకపోవడం వల్ల మన బహుజన వాదం వెనకబడి ఉన్న విషయం కూడా మనందరికీ తెలుసు.

అందువల్ల బహుజన రచనలను అన్నింటిని మీరు ఆర్డర్ చేసిన వెంటనే మీకు అందించే విధంగా చేద్దాం. బహుజన రచయితలను ఆర్థికంగా బలోపేతం చేయడం వల్ల మన చరిత్రలను వెలికితీసే విధంగా చేద్దాం పుస్తకాలను కొనండి చదవండి హాస్టల్ పిల్లలకు బహుమానం ఇవ్వండి.



OPEN 24/7



బహుజన్ బజార్

లాభాలు

- అన్ని ప్రాంతాలు తిరగకుండా ఇంటి నుండి కోరుకున్న పుస్తకాన్ని ఇంటి వద్దకు తెప్పించుకోవడం సులువవుతుంది తద్వారా సమయం డబ్బు ఆదా అవుతుంది
- మనవాళ్లు బహుజన చరిత్ర తెలుసుకోవడం బహుజన అభివృద్ధికి సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక రంగాలలో తగిన విధంగా అవగాహనకు అవకాశం ఉంటుంది
- బహుజనులకు సంబంధించిన రచయితలు ఎవరెవరు ఎక్కడ ఉన్నారు ఏమేమి రచనలు చేశారు సులభంగా ఒకే చోట తెలుస్తుంది
- బహుజన రచయితలు ఆర్థికంగా బలపడటం వల్ల పరిశోధనాత్మక పరిశోధనాత్మక అభివృద్ధి (Reserch and Development) సాధ్యం అవుతుంది

ఉచితం : రూ.1000/- లతో సభ్యత్వం తీసుకున్న వారికి సంవత్సర కాలంలో పుస్తకాల రవాణా ఖర్చులు ఉచితం?
రూ. 500/- లకు పైన కొనుగోలు చేసే పుస్తకాలపై కూడా రవాణా ఖర్చులు ఉచితం
ప్రతి ఒక్క బహుజనుడు కనీసం ఒక పుస్తకాన్ని కొని హాస్టల్ పిల్లలకు ఉచితంగా ఇచ్చి బహుజన అభివృద్ధి కి తోడ్పడండి

జై భీం ,జై పూలే, జై బహుజన

డాక్టర్ కె.శివ భాగ్యరావు బహుజన IRS-VRS
చైర్మన్ స్నేహ గ్రూప్

Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989